TGTEL/25/A0827

# ప్రజా దివాస్

తెలుగు దినపత్రిక

prajadivvs57@gmail.com

సంపుటి : 3 సంచిక : 216 | బుధవారం 29-07-2026 | ఎడిటర్: ఎస్ ఎన్ డి మౌనిక రవికుమార్ | పేజీలు : 8 వెల 3 /-

## విలేఖరులు కావలెను

అసలైన అక్షర జ్ఞానాన్ని తెలియజేస్తూ ... విలువలతో కూడిన జీవన శైలిలో ప్రేరణ కలిగించే విషయాలపై అవగాహన కలిగిస్తూ ... ప్రజల సాధకబాధకాల్లో మమేకమై పరిష్కార మార్గాలపై ప్రేరణ కలిగించాలి అనుకుంటున్నారా.. ? బాధ్యతయుతమైన జర్నలిజంలో రాణించాలనుకుంటున్నారా ... ? అయితే రండి ... అక్షరాన్ని అనుకున్న విధంగా రాద్దాం..

సెల్ : 9440060406

నియోజకవర్గ ఇంచార్జ్‌లు, జిల్లా స్టాఫర్‌లు మండల రిపోర్టల్‌లు కావలెను...

## మోదీ సెల్ఫీ వీడియో తొలగింపు..

### క్షమాపణలు చెప్పిన మెటా

- విద్యార్థి నిరసనలను ఉద్దేశించి ప్రధాని నరేంద్రమోదీ పోస్టు చేసిన సెల్ఫీ వీడియోను తొలగించడంపై సోషల్ మీడియా దిగ్గజం మెటా క్షమాపణలు చెప్పింది




## విద్యార్థులపై పోలీసుల తీరు సరికాదు: ప్రియాంకా గాంధీ

యాంటీ-పేపర్ లీక్ బిల్లు పై లోక్‌సభలో జరుగుతున్న చర్చలో కాంగ్రెస్ ఎంపీ ప్రియాంకా గాంధీ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆందోళనకారులపై పెల్లెట్ గన్స్ వినియోగించడాన్ని, లాఠీఛార్జి చేయడాన్ని తప్పుబట్టారు. ఆయుధాలు ప్రయోగించడానికి వారేమైనా ఉగ్రవాదులా అని ప్రశ్నించారు. విద్యార్థుల మీద పోలీసుల దౌర్జన్యంపై ప్రధాని మోదీ.. కేంద్ర హోంమంత్రి అమిత్‌షా సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. పేజి 2లో ▶



# ప్రశ్నపత్రాల లీకేజీలకు కారకులను కఠినంగా శిక్షించాలి

## అప్పట్లో గ్లోబరీనాపై చర్యలు తీసుకోకపోవడంతో సమస్య

- గ్లోబరీనా అక్రమాలు సీబీఎస్ఈకీ విస్తరించాయి
- కేసీఆర్ పెట్టిన ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు రూ.8 వేల కోట్లు
- ఇకనుంచి సకాలంలో ఫీజుల చెల్లింపునకు చర్యలు
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెల్లడి




ప్రశ్నపత్రాలలీకేజీలకు కారణమైన వాళ్లను కఠినంగా శిక్షించాలని ముఖ్యమంత్రి .రేవంత్ రెడ్డి అన్నారు. పరీక్షలను ఆన్‌లైన్‌లో నిర్వహించినప్పుడు పెద్దగా సమస్యలు లేవని, ఆఫ్‌లైన్‌లో నిర్వహించినప్పుడే సమస్యలు వస్తున్నాయన్నారు. కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌ను కలిసిన అనంతరం సీఎం రేవంత్ రెడ్డి విలేకరులతో మాట్లాడారు. అనుమతి లేకుండానే దేశంలో కోచింగ్ కేంద్రాలు పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్నాయని, అవి ప్రశ్నాపత్రాలు లీక్ అవ్వడానికి వేదికలుగా మారుతున్నాయని సీఎం విమర్శించారు. ఈ విషయంలోజాతీయస్థాయిలో ఒక విధానాన్ని రూపొందించాల్సిన అవసరమున్నదని సీఎం అభిప్రాయపడ్డారు. యూనివర్సిటీల మీద ఆధిపత్యం చెలాయించాలనే ప్రయత్నాన్ని కేంద్ర ప్రభుత్వం మానుకోవాలని సీఎం సూచించారు. విద్యను వీలైనంతవరకు రాష్ట్ర ప్రభుత్వ పరిధిలోనే ఉంచితే తప్పిదాలకు అవకాశం తక్కువగా ఉంటుందని, ఈ అంశంపై పార్లమెంట్ చర్చ జరగాల్సి ఉందన్నారు. సభలో చర్చ జరిగితే రాహుల్ గాంధీ అన్ని అంశాలపైమాట్లాడతారని సీఎం తెలిపారు. ప్రశ్నా పత్రాలలీకేజీల నివారణకు సంబంధించి కేంద్ర ప్రభుత్వం చేసే చట్టాన్ని చూసి తర్వాత రాష్ట్రంలో ఏం చేయాలనేదిచూస్తామని సీఎం ఒక ప్రశ్నకుబదులిచ్చారు. యూపీఎస్సీ విధానంలో తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్‌ను ప్రక్షాళన చేసి నియామకాలు చేపట్టడంతోనే తాము పారదర్శకంగా పరీక్షలను నిర్వహించామని సీఎం తెలిపారు. విద్యార్థులకు నష్టం వాటిల్లకుండా, వారికి నమ్మకం, విశ్వాసం కలిగించేలా పారదర్శకంగా పరీక్షలు నిర్వహిస్తున్నట్లు సీఎం చెప్పారు. గ్లోబరీనావంటి సంస్థలు నాడు అక్రమాలకు పాల్పడినా గత ప్రభుత్వం చర్యలు తీసుకోకపోవడంతో వాళ్లు సీబీఎస్ఈ పరీక్షలవరకు విస్తరించి, వాటిని గందరగోళంచేశారని సీఎం విమర్శించారు. ఇలాంటి సంస్థల పట్ల కఠినంగా వ్యవహరించాల్సిన అవసరం ఉందని సీఎం తెలిపారు. ఇందిరమ్మ ఇండ్లు, ఉపాధి పనులవిషయంలో సమస్యలను కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ దృష్టికి తీసుకెళ్లామని, వాటి పరిష్కారానికి కేంద్ర మంత్రి సానుకూలంగా స్పందించారని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. తెలంగాణలోపరిస్థితుల పరి శీలనకు క్షేత్రస్థాయి పర్యటనకు రావాలని కేంద్ర మంత్రిని ఆహ్వానించినట్లు సీఎం తెలిపారు. ఫీజురీయింబర్స్‌మెంట్ కు సంబంధించి కేసీఆర్ ప్రభుత్వం





## లక్ష్య సాధనపైనే యువత దృష్టి పెట్టాలి

- క్రమశిక్షణతో ఉంటే ఉన్నత శిఖరాలు
- విద్యా వ్యవస్థలో లోకేష్ సంస్కరణలు ప్రశంసనీయం
- పరీక్షల్లో ఫెయిల్ అవ్వడం ముగింపు కాదు
- మహిళలు ఆర్థికంగా ఉంటే కుటుంబం సంతోషం
- కుప్పంలో నారా భువనేశ్వరి పర్యటన

కుప్పం, జూలై 28:
విద్యార్థులు ఎంచుకున్న రంగంలో ప్రతిభ కనబరిస్తే అద్భుత విజయాలు సాధించవచ్చని ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ నారా భువనేశ్వరి తెలిపారు. కుప్పం పర్యటనలో భాగంగా పిఇఎస్ వైద్య కళాశాలలో విద్యార్థులతో నిర్వహించిన క్విజ్ కార్యక్రమంలో పాల్గొన్నారు. పేజి 2లో ▶

## ప్రజా సమస్యల పరిష్కారమే ప్రభుత్వ లక్ష్యం

### ప్రజావాణిని పరిశీలించిన మంత్రి పొన్నం ప్రభాకర్




# కష్టకాలంలో రైతులకు అండగా ఉండాలి

- ఎల్ నినో యాక్షన్ ప్లాన్ అమల్లో నిర్లక్ష్యం సహించను
- తాగునీటి సమస్య తలెత్తకుండా చూడాలి
- ప్రతి పంటకు బీమా నమోదు కలెక్టర్లదే బాధ్యత
- నిరంతరం పర్యవేక్షణకు ఎల్ నినో కంట్రోల్ రూమ్
- ఏడాదికి సరిపడా పశుగ్రాసం అందుబాటులో ఉంచాలి
- ఆగస్టు 3 నుంచి విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు
- రైతు సేవా కేంద్రాల స్థాయిలో ఇంప్లిమెంటేషన్ కమిటీలు
- అధికార యంత్రాంగం క్షేత్రస్థాయిలో పర్యటించాలి




## మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌కు అడ్వాన్స్‌డ్ క్రిటికల్ కేర్‌లో చికిత్స

### హెల్త్ బులెటిన్ విడుదల చేసిన యశోద ఆస్పత్రి వైద్యులు



హైదరాబాద్: బీఆర్ఎస్ నేత, మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి ఆరోగ్య పరిస్థితిపై యశోద ఆస్పత్రి వైద్యులు హెల్త్ బులెటిన్ విడుదల చేశారు. తీవ్రమైన పల్మనరీ ఎంబోలిజం కారణంగా రక్తప్రసరణ వ్యవస్థ కుప్పకూలి ఆయన షాక్‌కు గురైనట్లు వెల్లడించారు. ప్రస్తుతం అడ్వాన్స్‌డ్ క్రిటికల్ కేర్ యూనిట్‌లో చికిత్స అందిస్తున్నట్లు తెలిపారు. క్రిటికల్ కేర్, పల్మనరీ, కార్డియాక్, న్యూరాలజీ విభాగాలకు చెందిన వైద్యుల బృందం పర్యవేక్షణలో చికిత్స కొనసాగుతున్నట్లు పేర్కొన్నారు. మెకానికల్ వెంటిలేటర్‌పై చికిత్స కొనసాగుతున్నప్పటికీ, కనీస సపోర్ట్‌తో శ్వాస సంబంధిత పరిస్థితి, వైటల్స్ స్థిరంగా ఉన్నట్లు వైద్యులు వెల్లడించారు.

# భూ వివాదాల్లేని తెలంగాణ నిర్మాణంలో రీ-సర్వే కీలక ఘట్టం



- ప్రజలకు పూర్తి అవగాహన కల్పిస్తూ గ్రామసభలు నిర్వహించాలి
- రీసర్వేకు కలెక్టర్లు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలి
- నిర్దేశిరచిన గడువులోగా రీసర్వే పూర్తి చేయాలి
- అధికారులకు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆదేశం

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన భూముల రీ-సర్వే కార్యక్రమాన్ని అత్యంత ప్రాధాన్యతతో అమలు చేసి, నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార / పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అధికారులను ఆదేశించారు. భూ వివాదాలకు శాశ్వత పరిష్కారం చూపడంతో పాటు ప్రతి భూమికి స్పష్టమైన హద్దులు, ప్రతి సర్వే నంబర్‌కు భూదార్ గుర్తింపు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. మంగళవారం సచివాలయంలోని తన కార్యాలయంలో రీ-సర్వే జరుగుతున్న గ్రామాల్లో పురోగతి, ప్రజల స్పందన, ఎదురవుతున్న సమస్యలు, వాటి పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలపై రెవెన్యూ, సర్వే అధికారులతో మీాక్షించారు. సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా తొలి దశలో జిల్లాకు 70 గ్రామాల చొప్పున ఎంపిక చేసిన 2,240 గ్రామాల్లో రీ-సర్వే కార్యక్రమం కొనసాగుతోందన్నారు. ఈ రీసర్వేపై ప్రజల్లో పూర్తి అవగాహన కల్పించేందుకు ప్రతి గ్రామంలో గ్రామసభలు నిర్వహించాలని, రీ-సర్వే వల్ల కలిగే ప్రయోజనాలను రైతులకు,

## సీఎం చేతిలో బ్లాక్ మెయిలింగ్ సాధనంగా హైడ్రా: కేటీఆర్




- హైడ్రా ప్రభుత్వానికి బ్లాక్‌మెయిలింగ్ సాధనమని కేటీఆర్ ఆరోపణ.
- హైకోర్టు ఆదేశాలు ప్రభుత్వానికి చెంపపెట్టని వ్యాఖ్య.
- అధికార పార్టీ నేతల అక్రమ నిర్మాణాలపై చర్యలు లేవని విమర్శ.
- పేదల ఇళ్లనే లక్ష్యంగా చేసుకుంటున్నారని ఆరోపించారు.
- బీఆర్ఎస్ అధికారంలోకి వస్తే హైడ్రా రద్దు చేస్తామని ప్రకటించారు.
- అశ్వినీ వైష్ణవ్‌తో కేటీఆర్ భేటీ.

# సంపాదకీయం

## జమ్మూ--కశ్మీర్‌లో వాగ్దాన వంచన




జమ్మూ--కశ్మీర్‌కు రాష్ట్ర హోదా నిరుడు కురిసిన హిమసమూహమేనా? భారత రాజ్యాంగ అధికరణ 370ని రద్దు చేసి, జమ్మూ--కశ్మీర్ రాష్ట్రాన్ని కేంద్ర పాలిత ప్రాంతంగా మార్చివేసిన చరిత్రకు 5 ఆగస్టు 2026న ఏడు సంవత్సరాలు పూర్తవుతాయి. రానున్న ఈ ఏడవ వార్షికం సందర్భంగా జమ్మూ--కశ్మీర్‌కు రాష్ట్ర ప్రతిపత్తిని పునరుద్ధరించాలన్న డిమాండ్‌ను పునరుద్ఘాటించేందుకు ఆ కేంద్ర పాలిత ప్రాంత అధికార పక్షం నేషనల్ కాన్ఫరెన్స్ (ఎన్‌సీ) ఈ నెల 20న న్యూఢిల్లీలో ఒక నిరసన కార్యక్రమాన్ని నిర్వహించింది. ఎన్‌సీకి పీపుల్స్ డెమొక్రటిక్ పార్టీ (కశ్మీర్ లోయలో ప్రభావ ప్రాబల్యాలు ఉన్న పార్టీ) నుంచి తోడ్పాటు లభించలేదు. 'ఇండియా' కూటమి భాగస్వామ్య పక్షాలు ఎన్‌సీ నిరసన పట్ల ఉదాసీనత చూపాయి. అసలు ఈ జూలై 20న న్యూఢిల్లీలో ఆ కార్యక్రమాన్ని నిర్వహించడమే వివేకవంతమైన నిర్ణయం కాదు. ఎందుకంటే అదే రోజున కాక్రోచ్ జనతా పార్టీ పిలుపు మేరకు విద్యార్థులు, యువజనులు ఢిల్లీ వీధులలో పోటెత్తారు. పోలీసులు వారి పట్ల పాశవికంగా ప్రవర్తించారు. ఆ రోజు మీడియా దృష్టి అంతా ఈ నిరసన ప్రదర్శన, పోలీసులు దానిని అణచివేసిన తీరుపైనే కేంద్రీకృతమై ఉన్నది.

జూలై 20 నిరసనతో జమ్మూ--కశ్మీర్‌కు రాష్ట్ర హోదా పునరుద్ధరణ మళ్లీ ప్రజల్లో పెద్ద చర్చనీయాంశమవుతుందని నేషనల్ కాన్ఫరెన్స్ ఆశించింది. అయితే ఆ నిరసన ప్రభావ శూన్యంగా మిగిలిపోయింది. అయినప్పటికీ ఆ అపరిష్కృత డిమాండ్ దేశం ముందు ఒక అతి ముఖ్యమైన ప్రశ్నగా ఉన్నది. భారతదేశ చరిత్రలో ఒక రాష్ట్రాన్ని కేంద్ర పాలిత ప్రాంతంగా తగ్గించి వేయడమనేది ప్రప్రథమంగా జమ్మూ--కశ్మీర్ విషయంలోనే జరిగింది. ఆగస్టు 5, 2019న ఇది సంభవించినప్పుడు కశ్మీర్‌కు రాష్ట్ర హోదాను సాధ్యమైనంత త్వరలో పునరుద్ధరిస్తామని ప్రభుత్వం హామీ ఇచ్చింది. ఆ మాటను అందరూ విశ్వసించారు. అయితే ఏడు సంవత్సరాలు గడిచినా ఆ వాగ్దానం ఒక మాటగా మాత్రమే మిగిలిపోయింది. ఈ దురదృష్టకర పరిణామం ఆ ప్రాంత ప్రజలకే కాకుండా ప్రజాస్వామికవాదులైన సమస్త భారతీయులకూ దిగ్భ్రాంతి, వ్యాకులత కలిగిస్తోందనడంలో సందేహం లేదు.

కశ్మీర్‌కు రాష్ట్ర హోదా పునరుద్ధరణ విషయమై కేంద్ర ప్రభుత్వ వాగ్దానాల వివరాలను ఏప్రిల్ 2024లో కశ్మీర్ టైమ్స్ అనే స్వతంత్ర వెబ్‌సైట్ ప్రచురించింది. కశ్మీర్‌కు ప్రత్యేక ప్రతిపత్తిని కల్పించిన అధికరణ 370ని రద్దు చేసిన రెండు నెలలకు (అక్టోబర్ 2019లో) కేంద్ర హోం మంత్రి అమిత్‌షా పోలీసు అధికారుల సమావేశంలో మాట్లాడుతూ, 'సాధారణ పరిస్థితులు నెలకొన్న వెంటనే కశ్మీర్‌కు రాష్ట్ర హోదా పునరుద్ధరిస్తామని' చెప్పారు. అదే ఏడాది డిసెంబర్‌లో రామ్ మాధవ్ (ఆనాడు బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి) కశ్మీర్‌కు 'త్వరలోనే' రాష్ట్ర హోదా పునరుద్ధరణ అవుతుందని ఉద్ఘాటించారు. ఫిబ్రవరి 2021లో 'కశ్మీర్‌కు తగిన తరుణంలో పూర్తి స్థాయి రాష్ట్ర హోదాను పునరుద్ధరించేందుకు ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందని కేంద్ర హోంమంత్రి అమిత్‌షా చెప్పారు. అక్టోబర్ 2021లో కశ్మీర్‌ను సందర్శించిన అమిత్‌షా 'రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలు పూర్తయిన వెంటనే కశ్మీర్‌కు రాష్ట్ర ప్రతిపత్తి నిస్తామని ఉద్ఘాటించారు. జనవరి 2022లో అమిత్‌షా ఇలా చెప్పారు: 'నియోజకవర్గాల పునర్విభజన ప్రారంభమయింది. ఆ తరువాత అసెంబ్లీ ఎన్నికలు జరుగుతాయి. కశ్మీర్‌లో పరిస్థితులు యథాస్థితికి వచ్చిన వెంటనే రాష్ట్ర హోదా పునరుద్ధరిస్తామని లోక్‌సభకు హామీ ఇచ్చాను.' పదమూడు నెలల అనంతరం ప్రభుత్వ అనుకూల టీవీ చానెల్ నొకదానికి ఇచ్చిన ఇంటర్వ్యూలోనూ 'అసెంబ్లీ ఎన్నికలు పూర్తయిన వెంటనే కశ్మీర్‌కు రాష్ట్ర హోదా పునరుద్ధరిస్తామని స్పష్టంగా చెప్పాను' అని అమిత్‌షా అన్నారు. 2022లో జమ్మూ--కశ్మీర్‌లో నియోజకవర్గాల పునర్విభజన జరిగింది. జమ్మూ ప్రాంతంలో ఆరు కొత్త నియోజకవర్గాలు ఏర్పడగా కశ్మీర్ లోయలో ఒకటి మాత్రమే అదనంగా ఏర్పడింది. 2024 సెప్టెంబర్‌లో అసెంబ్లీ ఎన్నికలు నిర్వహించారు. నాలుగు నెలల ముందే ఉధాంపూర్--దోడాలో ఆ ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించిన ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, ఎన్నికల అనంతరం కశ్మీర్‌కు రాష్ట్ర ప్రతిపత్తిని పునరుద్ధరిస్తామని చెప్పారు. నియోజకవర్గాల పునర్విభజనతో ప్రత్యర్థి పక్షాల ఓట్లు చీలిపోయి తమకు లబ్ధి చేకూరుతుందని మోదీ, అమిత్‌షాలు విశ్వసించారన్నది స్పష్టం. అయితే వారి విశ్వాసం వమ్మయింది. ఇండియా కూటమి గెలుపును అడ్డుకోవడంలో వారి వ్యూహాలు విఫలమయ్యాయి. మొత్తం 90 నియోజకవర్గాలలో 49 ఇండియా కూటమికి దక్కాయి. వీటిలో 42 నేషనల్ కాన్ఫరెన్స్ గెలిచిన స్థానాలు. ఒమర్ అబ్దుల్లా ముఖ్యమంత్రి అయ్యారు. అసెంబ్లీ ఎన్నికలలో ప్రజల తీర్పును గౌరవించేందుకైనా కశ్మీర్‌కు రాష్ట్ర హోదా పునరుద్ధరణపై చిత్తశుద్ధి చూపారా? లేదు. కశ్మీర్‌కు రాష్ట్ర హోదా తప్పక ఇస్తామని మార్చి 2025లో అమిత్‌షా న్యూఢిల్లీలో అన్నారు. అదే ఏడాది అక్టోబర్‌లో కూడా 'తగిన సమయం'లో కశ్మీర్‌కు రాష్ట్ర హోదాను పునరుద్ధరిస్తామని ఆయన చెప్పారు.

ఈ హామీలలో ఏ ఒక్కదానినీ నెరవేర్చలేదని మరి చెప్పనవసరం లేదు. ఆ వాగ్దానాలలోని భాషను నిశితంగా పరిశీలించండి. ఉద్దేశపూర్వకంగానే అది అస్పష్టంగా, సందిగ్ధంగా ఉన్నట్టు అర్థమవుతుంది. 'సాధారణ పరిస్థితులు', 'త్వరలో', 'సరైన సమయంలో', 'తగిన తరుణంలో'-- వీటిల్లో ఏ ఒక్కటైనా ఎట్టకేలకు ఆసన్నమయిందని ఎవరైనా ఎలా నిర్ణయించగలరు? కశ్మీర్‌కు న్యాయబద్ధమైన పూర్తి స్థాయి రాష్ట్ర హోదా పునరుద్ధరణను జాప్యం చేసేందుకే పాలకులు ఇలా మాట్లాడుతున్నారనేది స్పష్టం.

2019 ఆగస్టు నుంచీ జమ్మూ--కశ్మీర్ ప్రజల ప్రజాస్వామిక హక్కులను న్యూఢిల్లీ పాలకులు పూర్తిగా అలక్ష్యం చేస్తున్నారు. ఈ జూలై తొలి రోజుల్లో అనంతనాగ్‌లో ఉగ్రవాద దాడిలో పోలీస్ కానిస్టేబుల్ ఒకరు చనిపోయారు. ఆ ఘటనకు బాధ్యులు అనే ఆరోపణతో 2500 మందిని అరెస్ట్ చేశారు! కశ్మీర్‌లో ప్రజాస్వామిక హక్కులపై మోదీ ప్రభుత్వానికి ఇసుమంత గౌరవం కూడా లేదనడానికి ఇంతకంటే మరో తార్కాణమేముంటుంది? ఒక వ్యక్తి దుర్మరణానికి ఇన్ని వేల మందిని నిందితులుగా పరిగణించడం న్యాయమేనా? ఇంతమంది పౌరులను ఒక వ్యక్తి హత్య కేసులో అనుమానించడానికి.. భారత రాజ్యాంగానికి ఏ వ్యాఖ్యానం సమ్మతిస్తుంది? రాజ్యాంగపరమైన ఈ ప్రశ్నకు సమాధానం లభించదు. ఎందుకంటే అది స్పష్టంగా పౌరుల ప్రాథమిక హక్కుల ఉల్లంఘన, సందేహం లేదు.

2024 అసెంబ్లీ ఎన్నికలలో 64శాతం మంది ఓటర్లు తమ ప్రజాస్వామిక హక్కును వినియోగించుకున్నారు. కశ్మీర్‌లో ఇది రికార్డు స్థాయి పోలింగ్. జమ్మూ--కశ్మీర్ ప్రజలు బహుళ--పార్టీ ప్రజాస్వామ్యాన్ని గట్టిగా కోరుకుంటున్నారని, కనుకనే మున్నెన్నడూ లేని విధంగా అసెంబ్లీ ఎన్నికలలో పెద్ద ఎత్తున పోలింగ్‌లో పాల్గొన్నారని స్పష్టమవుతుంది. నేషనల్ కాన్ఫరెన్స్ అధికారంలోకి వచ్చి రెండేళ్లు కావొస్తోంది. అయినా కేంద్ర ప్రభుత్వం ఇప్పటికీ ఆ ప్రజా తీర్పును ధిక్కరిస్తోంది, అపహసిస్తోంది. కశ్మీర్‌కు రాష్ట్ర హోదా పునరుద్ధరణకు తిరస్కరిస్తోంది.

1950--2019 సంవత్సరాల మధ్య జమ్మూ--కశ్మీర్ భారత గణతంత్ర రాజ్యంలో ఒక పూర్తిస్థాయి రాష్ట్రంగా ఉన్నది. అదేకాలంలో భారత్‌లో అంతర్భాగాలుగా ఉన్న తొమ్మిది హిమాలయ ప్రాంతాలు రాష్ట్ర ప్రతిపత్తిని సాధించుకున్నాయి. అప్పటివరకు ఆ ప్రాంతాలకు రాష్ట్ర ప్రతిపత్తిని కల్పించడమనేది ఆచరణీయం కాని విషయంగా భావించేవారు. ఆ రాష్ట్రాలు: అరుణాచల్‌ప్రదేశ్, నాగాలాండ్, మిజోరం, మేఘాలయ, సిక్కిం, త్రిపుర, మణిపూర్, హిమాచల్‌ప్రదేశ్, ఉత్తరాఖండ్. గమనార్హమైన విషయమేమిటంటే ఈ తొమ్మిది రాష్ట్రాలలోను జమ్మూ--కశ్మీర్‌లో కంటే తక్కువ జనాభా ఉన్నది. నిజానికి పలు హిమాలయ రాష్ట్రాలలో చాలా చాలా తక్కువ జనాభా మాత్రమే ఉన్నది. అయినా ఆ ప్రాంతాలన్నీ రాష్ట్ర ప్రతిపత్తిని పొందాయి. ప్రజాస్వామికంగా ఎన్నికైన వాటి ప్రభుత్వాలు నిజమైన అధికారాలు చలాయిస్తున్నాయి. మరి జమ్మూ--కశ్మీర్‌లో ఆగస్టు 2019 నుంచి ప్రజాస్వామికంగా ఎన్నికవ్వని లెఫ్టినెంట్ గవర్నర్ ఒక వైస్రాయిలా పరిపాలిస్తున్నాడు. న్యూఢిల్లీ పాలకులకు

# మహిళలపై వైసీపీ చిన్నచూపు నిదర్శనం

ప్రభుత్వంపై విమర్శలు చేసే వైసీపీ మహిళా నేతలు రోజా, విడదల రజిని, వరుదు కల్యాణి, శ్యామల ఇప్పుడు ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు. సొంత పార్టీ నాయకుడు తప్పు చేస్తే మౌనంగా ఉండటం సరికాదన్నారు.

**వరకట్న వేధింపులపై ఆగ్రహం**

వరకట్న దురాచారాన్ని అరికట్టాలని పోరాటాలు జరుగుతుంటే, మాజీ మంత్రి ఇంట్లోనే వేధింపులు జరగడం సిగ్గుచేటని పేర్కొన్నారు. ప్రశ్నించిన మహిళలపై సోషల్ మీడియాలో క్యారెక్టర్ అసాసినేషన్ చేయించడం వైసీపీకి అలవాటుగా మారిందని మండిపడ్డారు. దేవుళ్ల దగ్గర ప్రమాణాలు చేసి అబద్ధాలు చెప్తే శిక్ష తప్పదని హెచ్చరించారు.

**బాధితురాలికి మద్దతు**

గతంలో కూడా పలువురు వైసీపీ నేతలు మహిళలను అవమానించేలా ప్రవర్తించారని సుజాత ఆరోపించారు. అందుకే ప్రజలు ఆ పార్టీని 11 సీట్లకు పరిమితం చేశారని చెప్పారు. వైఖరి మార్చుకోకపోతే డిపాజిట్లు కూడా దక్కవని, బాధిత మహిళకు న్యాయం జరిగే వరకు తెలుగుదేశం పార్టీ తరఫున పోరాడతామని తెలిపారు.

# సీఎం చేతిలో బ్లాక్ మెయిలింగ్ సాధనంగా హైడ్రా: కేటీఆర్

మొదటి పేజీ తరువాయి

దిల్లీ: అధికార పార్టీ నేతల అక్రమ నిర్మాణాలపై హైడ్రా చర్యలు తీసుకోవడం లేదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. హైడ్రాపై హైకోర్టు ఆదేశాలు ప్రభుత్వానికి చెంపపెట్టు అని వ్యాఖ్యానించారు. దిల్లీలో మీడియాతో ఆయన మాట్లాడారు.

"హైడ్రా తొమ్మిది తలల విష సర్పమని హైకోర్టు చెప్పింది. సీఎం చేతిలో హైడ్రా బ్లాక్ మెయిలింగ్ సాధనంగా మారింది. మంత్రులు పొంగులేటి, వివేక్‌తో పాటు ఎమ్మెల్సీ పట్నం మహేందర్‌రెడ్డి ఇళ్లు ఎందుకు కూల్చట్లేదు?బడా బాబులను వదిలి పేదల ఇళ్ల జోలికే ఎందుకు వెళ్తున్నారు? ఒక్క ఇల్లు కట్టకపోయినా.. వేల ఇళ్లు కూల్చివేశారు. బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చాక హైకోర్టు సూచనలతో హైడ్రాను రద్దు చేసి బంగాళాఖాతంలో విసిరేస్తాం" అని కేటీఆర్ వ్యాఖ్యానించారు.

**కేంద్రమంత్రి అశ్వినీ వైష్ణవ్‌తో కేటీఆర్ భేటీ**

అంతకుముందు రైల్వేశాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్‌తో కేటీఆర్ భేటీ అయ్యారు. రాష్ట్రానికి చెందిన పలు రైల్వే సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. మనోహరాబాద్-సిద్దిపేట-సిరిసిల్ల-వేములవాడ-కొత్తపల్లి రైల్వే లైన్‌ను మిషన్ మోడ్‌లో పూర్తి చేయాలని కోరారు. సిరిసిల్ల నియోజకవర్గానికి అత్యంత కీలకమైన 151 కి.మీ మనోహరాబాద్-సిద్దిపేట-సిరిసిల్ల-వేములవాడ-కొత్తపల్లి న్యూ బ్రాడ్ గేజ్ రైల్వే ప్రాజెక్టును అత్యవసరంగా పూర్తి చేయాలని విజ్ఞప్తి చేశారు. కేసీఆర్ కేంద్ర మంత్రిగా ఉన్న సమయంలో ఈ ప్రాజెక్టుకు శంకుస్థాపన జరిగిందని, అనంతరం కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో పూర్తిగా నిలిచిపోయిందన్నారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పడిన తర్వాత కేసీఆర్ ప్రత్యేక చొరవతో ఈ ప్రాజెక్టు మళ్లీ పట్టాలెక్కిందని కేంద్రమంత్రి దృష్టికి తీసుకెళ్లారు.

# భూ వివాదాల్లేని తెలంగాణ నిర్మాణంలో రీ-సర్వే కీలక ఘట్టం

మొదటి పేజీ తరువాయి

భూ యజమానులకు వివరించాలని అధికారులకు సూచించారు. ప్రజల సహకారంతోనే ఈ కార్యక్రమం విజయవంతమవుతుందని తెలిపారు. రీ-సర్వే జరుగుతున్న ప్రతి గ్రామంలో అధికారులు క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉండాలని, ప్రజలు వ్యక్తం చేసే సందేహాలను వెంటనే నివృత్తి చేయాలని మంత్రి గారు ఆదేశించారు. భూముల హద్దుల నిర్ధారణలో పారదర్శకత పాటిస్తూ ప్రతి దశలో ప్రజలను భాగస్వాములుగా చేయాలని సూచించారు. రీ-సర్వే పనులను కలెక్టర్లు స్వయంగా పర్యవేక్షించాలని, వారానికోసారి పురోగతిని సమీక్షించాలని ఆదేశించారు. రెవెన్యూ, సర్వే శాఖ అధికారులు పూర్తి సమన్వయంతో పనిచేసి నిర్ణీత లక్ష్యాలను సాధించాలని చెప్పారు. ఎక్కడైనా సమస్యలు తలెత్తితే వెంటనే ప్రభుత్వ దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించుకోవాలని సూచించారు. భూమి రైతుకు కేవలం ఆస్తి మాత్రమే కాదని, అది కుటుంబ జీవనాధారమని పేర్కొన్న మంత్రి, దశాబ్దాలుగా కొనసాగుతున్న భూ వివాదాలకు శాశ్వత పరిష్కారం చూపేందుకే ప్రభుత్వం అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో రీ-సర్వే చేపట్టిందన్నారు. డీజీపీఎస్, రోవర్స్, జీఐఎస్ వంటి ఆధునిక సాంకేతికత తో శాస్త్రీయ పద్ధతిలో సర్వే నిర్వహించడం వల్ల ప్రతి కమతానికి ఖచ్చితమైన హద్దులు నిర్ణయించబడ తాయని తెలిపారు. రీ-సర్వే పూర్తయిన అనంతరం ప్రతి సర్వే నంబర్‌కు ప్రత్యేక భూదార్ నంబర్ కేటాయించి, భూ భారతి పోర్టల్‌లో నమోదు చేయడం ద్వారా భూముల యాజమాన్యంపై శాశ్వత స్పష్టత ఏర్పడుతుందని మంత్రి తెలిపారు. దీనివల్ల భూ రిజిస్ట్రేషన్లు, మ్యుటేషన్లు మరింత పారదర్శకంగా, వేగవంతంగా జరుగుతాయని చెప్పారు. ఈ కార్యక్రమాన్ని అధికారులు కేవలం ప్రభుత్వ విధిగా కాకుండా ప్రజల జీవితాలను ప్రభావితం చేసే కీలక బాధ్యతగా భావించి అంకితభావంతో పనిచేయాలని మంత్రి పొంగులేటి సూచించారు. ప్రభుత్వం నిర్దేశిరచిన లక్ష్యాల మేరకు రీ-సర్వేను విజయవంతంగా పూర్తి చేసి, భూ వివాదాల్లేని తెలంగాణ నిర్మాణానికి తోడ్పడాలని పిలుపునిచ్చారు. నక్షా లేని 373 గ్రామాల్లో కూడా రీసర్వే చురుకుగా సాగుతోందని వీలైనంత త్వరితగతిన సర్వేను పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. ఆయా గ్రామాల్లో అధికారులు సర్వేకు వెళ్లినప్పుడు ముందుగానే పట్టాదారులకు విధిగా నోటీసులు ఇవ్వాలని అదేవిధంగా ఆ గ్రామంలో ప్రభుత్వ భూములకు మార్కింగ్ చేయాలని గ్రామకంఠం హద్దులను నిర్ణయించిన తర్వాతే సర్వే చేపట్టాలని సూచించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా వారు సంతృప్తి చేందేలా సర్వే చేపట్టాలని ఏది చేసినా ప్రజా కోణంలోనే చేయాలని అన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారమే ప్రభుత్వ లక్ష్యం

మొదటి పేజీ తరువాయి

హైదరాబాద్,జూలై28: ప్రజా సమస్యలకు వేగవంతమైన పరిష్కారం అందించడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని హైదరాబాద్ జిల్లా ఇంచార్జి, బీసీ సంక్షేమం మరియు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. మంగళవారం ప్రజా భవన్‌లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమాన్ని మంత్రి పొన్నం ప్రభాకర్ పరిశీలించారు. ప్రజావాణికి వచ్చిన ప్రజల నుంచి వినతిపత్రాలను స్వీకరించి, సంబంధిత అధికారులతో నేరుగా ఫోన్‌లో మాట్లాడి సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ప్రధానంగా భూ సమస్యలు, ఇందిరమ్మ ఇళ్ల మంజూరు, 2ఃఊఐ గృహాలు, రెవెన్యూ, మున్సిపల్, సంక్షేమం తదితర వివిధ శాఖలకు సంబంధించిన ఫిర్యాదులపై సమీక్ష నిర్వహించి, అర్హులైన ప్రతి దరఖాస్తుదారుడికి న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ప్రవాసి ప్రజావాణి ద్వారా విదేశాల్లో ఉపాధి, ఉద్యోగాలు, ఇతర కారణాలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న తెలంగాణ ప్రజల వినతులను కూడా మంత్రి పరిశీలించి, సంబంధిత శాఖల సమన్వయంతో వీలైనంత త్వరగా పరిష్కరించేలా చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రజావాణిలో ప్రజల నుంచి ప్రతిరోజూ అందుతున్న వినతులు, వాటి పరిష్కార స్థితి, శాఖల వారీగా తీసుకుంటున్న చర్యలపై మంత్రి అధికారులతో సమీక్ష నిర్వహించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రతి వినతిని బాధ్యతాయుతంగా పరిశీలించి, నిర్ణీత గడువులో పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ఎ÷-లానింగ్ బోర్డు వైస్ చైర్మన్ చిన్నారెడ్డి, ప్రజావాణి నోడల్ అధికారి విద్యాసాగర్‌లతో మంత్రి మాట్లాడి ప్రజావాణి నిర్వహణ, సమస్యల పరిష్కార ప్రక్రియపై వివరాలు తెలుసుకున్నారు. ప్రజల సమస్యలను ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యంగా తీసుకుంటోందని, ప్రజావాణి ద్వారా వచ్చిన ప్రతి వినతికి పారదర్శకంగా, వేగవంతంగా పరిష్కారం అందేలా రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు.

# మోదీ సెల్ఫీ వీడియో తొలగింపు..

మొదటి పేజీ తరువాయి

సాంకేతిక సమస్య కారణంగా తమ ప్లాట్‌ఫామ్ వేదికగా అది కొద్దిసేపు కనిపించలేదని వెల్లడించింది. దీనివెనక ఎలాంటి ఉద్దేశపూర్వక నియంత్రణ చర్యలు లేవని వివరణ ఇచ్చింది.

"పొరపాటుగా ఆ కంటెంట్ తొలగింపునకు గురైంది. వెంటనే దానిని పునరుద్ధరించాం" అని మెటా ప్రతినిధి ఒక ప్రకటనలో వెల్లడించారు. ఈ మేరకు జాతీయ మీడియా కథనాలు వెల్లడించాయి. అయితే కేంద్ర ప్రభుత్వం ఈ ఘటనను తీవ్రంగా పరిగణించిందని తెలుస్తోంది. ఇప్పటికే ఐటీ మంత్రిత్వ శాఖ మెటా, ఇన్‌స్టాగ్రాం ఉన్నతస్థాయి అధికారులకు సమన్లు ఇచ్చింది.

మైనర్లు, నేరాభియోగాలు లేనివారిని విడుదల చేయండి.. విద్యార్థుల ఆందోళనపై సుప్రీం

నీట్ పేపర్ లీక్‌కు వ్యతిరేకంగా ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలంటూ దేశ రాజధాని దిల్లీలో విద్యార్థులు నిరసనలు చేపట్టిన సంగతి తెలిసిందే. ఆ నేపథ్యంలో గురువారం అర్ధరాత్రి ప్రధాని మోదీ (గ్రవీ వీశీఎఱ) సెల్ఫీ వీడియోను ఇన్‌స్టాలో షేర్ చేశారు. "స్నేహితులారా.. పేపర్ లీక్ అనేది సాధారణ అంశం కాదని నాకు తెలుసు..' అంటూ సాగిన ఈ జెన్-జీ (+వఱ్గ) స్టైల్ సెల్ఫీ నెట్టింట్లో వైరల్ అయింది. ఇది మంగళవారం తెల్లవారుజామున కొద్దిసేపు కనిపించలేదు. తర్వాత అందుబాటులోకి వచ్చింది.

# విద్యార్థులపై పోలీసుల తీరు సరికాదు: ప్రియాంకా గాంధీ

మొదటి పేజీ తరువాయి

దేశయువత తమ ప్రజాస్వామ్య హక్కులను శాంతియుతంగా వినియోగించుకుంటుండగా.. వారిపై దాడి చేయడం సరైన చర్య కాదన్నారు.

విద్యార్థుల నిరసనను ఆయుధాలతో అణచివేయాలని పోలీసులకు ఎవరు ఆదేశాలు ఇచ్చారని ఆమె ప్రశ్నించారు. పేపర్ లీక్‌ల కారణంగా బలవన్మరణానికి పాల్పడిన విద్యార్థుల కుటుంబాలకు తగిన న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. పిల్లల్ని కోల్పోయిన తల్లిదండ్రుల బాధ ఎవరు తీరుస్తారని ప్రశ్నించారు.

విద్యామంత్రిగా ఆయన్ను అంగీకరించరు - రాహుల్

కేంద్ర విద్యాశాఖ మంత్రిగా ప్రహ్లాద్ జోషిని నియమించడాన్ని కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ తీవ్రంగా తప్పుపట్టారు. విద్యాశాఖ మంత్రిగా ఆయన్ను ఈ దేశ మహిళలు అంగీకరించరని అన్నారు.

# కష్టకాలంలో రైతులకు అండగా ఉండాలి

మొదటి పేజీ తరువాయి

**అమరావతి, జూలై 28 :**

ఎల్ నినో కష్టకాలంలో రైతులకు సరైన సమాచారం, సహకారం అందిస్తూ అండగా నిలవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులను ఆదేశించారు. సచివాలయంలో ఎల్ నినో ప్రభావం, ప్రభుత్వ పరంగా తీసుకోవాల్సిన చర్యలపై సమీక్ష నిర్వహించారు. రాష్ట్రంలో జూలై నెలలో 69 శాతం లోటు వర్షపాతం నమోదైనట్లు, రాబోయే మూడు నెలల్లో కూడా లోటు వర్షపాతం ఉండే అవకాశం ఉందని అధికారులు వివరించారు. పశ్చిమ గోదావరి, ప్రకాశం, అన్నమయ్య, కృష్ణా, కడప జిల్లాల్లో వర్షాభావ పరిస్థితులు ఎక్కువగా ఉంటాయని తెలిపారు.

**పంటల బీమా తప్పనిసరి**

రాష్ట్రంలో 122 హై రిస్క్ మండలాలను గుర్తించినట్లు అధికారులు చెప్పగా, బోర్ల ఆధారంగా పంటలను కాపాడుకునేలా చర్యలు తీసుకోవాలని సీఎం సూచించారు. ఆగస్టు 3 నుంచి అవగాహన కార్యక్రమాలు చేపట్టి, ప్రత్యామ్నాయ పంటలు ప్రోత్సహించాలని ఆదేశించారు. రాష్ట్రంలో వేసిన ప్రతి పంటకూ బీమా నమోదు చేయించాలని, లేకపోతే కలెక్టర్లే బాధ్యత వహించాలని హెచ్చరించారు.

**ఏడాదికి సరిపడా పశుగ్రాసం**

తాగునీటి సమస్య రాకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని సీఎం ఆదేశించారు. ఐదు నెలలకు సరిపడా పశుగ్రాసం సిద్ధం చేశామని అధికారులు చెప్పగా, ఎల్ నినో ప్రభావం సుదీర్ఘంగా ఉండే అవకాశం ఉన్నందున ఏడాదికి సరిపడా పశుగ్రాసాన్ని అందుబాటులో ఉంచాలని సీఎం స్పష్టం చేశారు.

**ఎల్ నినో కంట్రోల్ రూమ్**

ఎల్ నినో ప్రభావాన్ని ఎప్పటికప్పుడు పర్యవేక్షించేందుకు ప్రత్యేక కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. భూగర్భ జలాలు, పంటల పరిస్థితిని పరిశీలించి రైతు సేవా కేంద్రాల ద్వారా రైతులకు తగిన సలహాలు, సూచనలు అందించాలని స్పష్టం చేశారు. ముందుగానే సమాచారం ఇస్తే రైతులకు పెట్టుబడి వృథా కాదని పేర్కొన్నారు.

**పాల ఉత్పత్తి తగ్గకూడదు**

పశువులకు దాణా కొరత రాకూడదని, పాల ఉత్పత్తి ఏమాత్రం తగ్గకూడదని సీఎం హెచ్చరించారు. విజ్ఞాన భారత్ సంబంధిత పథకాల నిధులను సమర్థవంతంగా వినియోగించుకోవాలని చెప్పారు. మార్కెట్ కమిటీలు, నీటి సంఘాలు, వ్యవసాయ విశ్వవిద్యాలయ విద్యార్థుల సేవలను భాగస్వామ్యం చేయాలని సూచించారు.

**ఆర్ఎస్కే స్థాయిలో కమిటీలు**


రైతు సేవా కేంద్రాల సిబ్బంది కన్వీనర్లుగా కార్యాచరణ అమలు కమిటీలను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ప్రజాప్రతినిధులు, అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించాలని, నిత్యావసరాలు, కూరగాయల ధరలు పెరగకుండా చర్యలు తీసుకోవాలని చెప్పారు. ప్రతి జిల్లాకు ఒక మొబైల్ రైతు బజార్ ఏర్పాటు చేయాలని సూచించారు.

**కార్యక్రమంలో భాగస్వామ్యం**

ఈ సమీక్షా సమావేశంలో మంత్రి అచ్చెన్నాయుడు, వ్యవసాయ శాఖ సహా వివిధ శాఖల ఉన్నతాధికారులు, వ్యవసాయ శాస్త్రవేత్తలు పాల్గొన్నారు.

# లక్ష్య సాధనపైనే యువత దృష్టి పెట్టాలి

మొదటి పేజీ తరువాయి



లక్ష్య సాధనలో ముందుకు వెళ్లడంపైనే యువత దృష్టి పెట్టాలని, క్రమశిక్షణతో మెలిగితే ఉన్నత శిఖరాలను చేరుకోవచ్చని సూచించారు.

**టెక్నాలజీ వినియోగం**

పరీక్షల్లో విఫలమవడం జీవితానికి ముగింపు కాదని, ఎవరూ ఆత్మహత్యలు చేసుకోవద్దని భువనేశ్వరి కోరారు. విద్యార్థులు పుస్తకాలు చదివే అలవాటు పెంచుకోవాలని, టెక్నాలజీని విజ్ఞాన పెంపొందింపునకు మాత్రమే ఉపయోగించాలని పిలుపునిచ్చారు. మాదకద్రవ్యాలకు యువత దూరంగా ఉండాలని స్పష్టం చేశారు.

**ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాలు**

రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు అత్యుత్తమ విద్య అందుతోందని, తల్లికి వందనం పథకం విద్యార్థుల చదువుకు ఎంతో దోహదపడుతుందని పేర్కొన్నారు. విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కృషితో వేలాది మంది విద్యార్థులు ప్రైవేటు నుంచి ప్రభుత్వ పాఠశాలల్లో చేరుతున్నారని అభినందించారు.

**మహిళల ఆర్థిక స్వావలంబన**

అగరం గ్రామంలో మహిళలతో ముఖాముఖి నిర్వహించిన భువనేశ్వరి, కుప్పం ప్రజలే తమ కుటుంబమని చెప్పారు. కూటమి ప్రభుత్వం హామీ ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాలను విజయవంతంగా అమలు చేస్తోందని తెలిపారు. మహిళలు ఆర్థికంగా బలపడితే కుటుంబం సంతోషంగా ఉంటుందని తెలిపారు.

# కాలానికి అనుగుణంగా తీరొక్క కూరగాయల సాగు

**- ఎల్ నినో ప్రభావానికి అధిగమించేందుకు మారుపాక రైతు వినూత్న విధానంలో ముందుకు**
**- పరిశీలించి అభినందించిన జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్**
**వేములవాడ అర్బన్ మండలం మారుపాకలో 30 గుంటల్లో ఆరు రకాల కూరగాయలు సాగు చేస్తున్న రైతు చెరుకు తిరుపతి**

వేములవాడ, జూలై -28ప్రజా దివస్

కాలానికి అనుగుణంగా తీరొక్క కూరగాయలు సాగు చేస్తున్నారు వేములవాడ అర్బన్ మండలం మారుపాక గ్రామానికి చెందిన చెరుకు తిరుపతి. ఎల్ నినో ప్రభావంతో తక్కువ వర్షపాతం కురిసే అవకాశం ఉండడం, భూ గర్భ జలాలు రానురాను తగ్గుముఖం పడుతున్న నేపథ్యంలో ప్రస్తుత వాతావరణ పరిస్థితులు భిన్నంగా నమోదు అవుతున్నాయి. సంప్రదాయ వరి ఇతర పంటలకు సాగు నీరు ఎక్కువ అవసరం అవుతుంది. ఎల్ నినో ప్రభావం, తక్కువ వర్షపాతంతో ఇబ్బందులు అధిగమించేందుకు తనకు ఉన్న ఐదు ఎకరాలను బీడుగా వదిలివేయవద్దని, తక్కువ నీటితో ప్రత్యామ్నాయ పంటలు సాగు చేసి ఆదాయం పొందాలనే ఉద్దేశంతో వేములవాడ అర్బన్ మండలం మారుపాక గ్రామానికి చెందిన చెరుకు తిరుపతి అనే రైతు తనకు ఉన్న ఐదు ఎకరాల భూమిలో వరికి బదులుగా ఇతర పంటలు సాగు చేస్తానని నిర్ణయించుకున్నారు. దాదాపు 30 గంటల విస్తీర్ణంలో ప్రస్తుతం బీరకాయ, కాకర కాయ, బెండకాయ, గోరు చిక్కుడు, సోర కాయ, మెంతి కూర సాగు చేస్తున్నారు. ఇప్పుడు బీరకాయ పంట చేతికి వచ్చింది. మిగతా భూమిలో వివిధ పంటలు సాగు చేసేందుకు ప్రణాళిక సిద్ధం చేసుకుంటున్నారు. వరికి బదులుగా కూరగాయలు వేములవాడ అర్బన్ మండలం మారుపాకలో రైతునేస్తం కార్యక్రమానికి హాజరైన జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆ రైతు వివిధ రకాల కూరగాయలు సాగు చేస్తున్న విషయం తెలిసి నేరుగా ఆతడి వ్యవసాయ భూమికి వెళ్లారు. ఏ ఏ పంటలు వేస్తున్నారు? ఎంత విస్తీర్ణంలో వేశారు? సాగులో మెలకువలు .. సాగు విధానం తదితర అంశాలపై తిరుపతిని జిల్లా కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుత వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా చెరుకు తిరుపతి కూరగాయలు సాగు చేయడాన్ని చూసి జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ అభినందించారు. జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. ఎల్ నినో ప్రభావంతో వర్షాలు తక్కువగా కురిసే అవకాశం ఉందని, భూగర్భ జలాలు తగ్గుతున్నాయని వెల్లడించారు. ఈ నేపథ్యంలో రైతు సంప్రదాయ పంటలు సాగు చేయకుండా కూరగాయలు సాగు చేస్తున్నారని వివరించారు. వరికి బదులుగా కూరగాయలు సాగు చేసి ఆదాయం పొందే మార్గాన్ని రైతు అవలంబిస్తున్నారని తెలిపారు. వివిధ రకాల



కూరగాయలు సాగు చేయడంతో తనకు మంచి ఆదాయం వచ్చే అవకాశం ఉందని, వాతావరణ ఇబ్బందులు, నీటి సమస్య దూరం చేసుకునే అవకాశం ఉందని వెల్లడించారు. అలాగే సేంద్రియ ఎరువులు ఉపయోగించి పంటలు సాగు చేస్తే రైతులకు మరింత ఎక్కువ ఆదాయం వచ్చే అవకాశం ఉందని తెలిపారు. మిగతా రైతులు కూడా తమకు ఉన్న భూమిలో ఆరుతడి పంటలు, కూరగాయలు సాగు చేసి ఆదాయం పొందాలని, ప్రస్తుత వాతావరణ ఇబ్బందుల నుంచి బయట పడాలని పిలుపు నిచ్చారు. ఉద్యానవన శాఖ, ఇతర శాఖల నుంచి వచ్చే ప్రభుత్వ సహాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని రైతులకు సూచించారు. ఈ ఏడాది రైతులు ప్రత్యామ్నాయ పంటల వైపు సాగాలని పిలుపు నిచ్చారు. పరిశీలనలో వేములవాడ మార్కెట్ కమిటీ చైర్మన్ రొండి రాజు, ఆత్మ కమిటీ వేములవాడ డివిజన్ అధ్యక్షుడు ముస్కు ముకుందరెడ్డి, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అఫ్జల్ బేగం, తహసీల్దార్ జయంత్ కుమార్ తదితరులు ఉన్నారు.

# పట్టణ వ్యాపారుల సంఘం ఆధ్వర్యంలో బద్ది పోచమ్మకు బోనాలు

వేములవాడ / ప్రజాదివాస్ జూలై 28






వేములవాడలో శ్రీ రాజరాజేశ్వర వ్యాపారుల సంఘం ఆధ్వర్యంలో మంగళవారం బద్ది పోచమ్మ అమ్మవారికి భక్తిశ్రద్ధలతో బోనం సమర్పించారు. ఈ సందర్భంగా శ్రీ రాజరాజేశ్వర స్వామివారికి జోట కోడెలు కట్టి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం జోట గొర్రె పిల్లలతో, దప్పు చప్పుళ్ల నడుమ అమ్మవారికి బోనాలను ఘనంగా తీసుకెళ్లి మొక్కులు చెల్లించారు. ఇది గత 13 సంవత్సరాలుగా ఆషాఢ మాసంలో నిర్వహిస్తున్న ఆనవాయితీ కార్యక్రమమని సంఘం ప్రతినిధులు తెలిపారు. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షులు పిన్నింటి హన్మాండ్లు మాట్లాడుతూ వ్యాపారులు అభివృద్ధి చెందాలని, కుటుంబాలు సుఖసంతోషాలతో ఉండాలని, సకాలంలో వర్షాలు కురిసి ప్రజలందరూ ఆయురారోగ్యాలతో ఉండాలని శ్రీ రాజరాజేశ్వర స్వామి, బద్ది పోచమ్మ తల్లిని ప్రార్థించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం గౌరవ అధ్యక్షులు ప్రతాప రామకృష్ణ, యెల్ల పోశెట్టి, ప్రధాన కార్యదర్శి ఎడ్ల నాగరాజు, కోశాధికారి దయ్యాల శ్రీనివాస్‌తో పాటు సంఘం నాయకులు, సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రజలకు సత్వర న్యాయం, విజిబుల్ పోలీసింగ్ పై ప్రత్యేక దృష్టి సారించాలి.

**- వార్షిక తనిఖీల్లో భాగంగా వేములవాడ పట్టణ పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ.**

వేములవాడ/ప్రజాదివాస్ జూలై 28

మంగళవారం రోజున వార్షిక తనిఖీల్లో భాగంగా జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే వేములవాడ పట్టణ పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేశారు. ఈసందర్భంగా పోలీసు సిబ్బంది నుంచి గౌరవ వందనం స్వీకరించి,వారు ప్రదర్శించిన ఫుట్ డ్రిల్, లాఠీ డ్రిల్‌ను,వారికి కేటాయించిన కిట్ ఆర్టికల్స్ ని పరిశీలించారు.

అనంతరం స్టేషన్‌లోని వివిధ విభాగాలు, రికార్డులు, రిజిస్టర్లు, క్రైమ్ రికార్డులు, జనరల్ డైరీ, ఆర్మ్ రూమ్, స్టోర్స్, లాకప్ రూమ్‌లను క్షుణ్ణంగా పరిశీలించి,పెండింగ్‌లో ఉన్న కేసులను సమగ్రంగా సమీక్షిస్తూ, విచారణలో ఉన్న కేసుల పురోగతిని అధికారులను అడిగి తెలుసుకున్నారు. స్టేషన్ పరిధిలోని శాంతిభద్రతల పరిస్థితులు,నేరాల స్థితిగతులపై సవివరంగా అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ.... ప్రజలకు మరింత చేరువయ్యేలా పోలీస్ విధులు ఉండాలని, ప్రతి ఫిర్యాదుపై తక్షణమే స్పందించి బాధితులకు చట్టప్రకారం న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. కేసుల విచారణలో త్వరగతిన







దర్యాప్తు,సాక్ష్యాల సేకరణలో నిష్పక్షపాత దృక్పథం అవసరమని తెలిపారు. పోలీస్ స్టేషన్ అధికారులు, సిబ్బంది పనితీరు భేషుగ్గా ఉందని అభినందించారు. పోలీస్ స్టేషన్ పరిసర ప్రాంతాల్లో 5ఎ విధానాన్ని పాటిస్తూ పరిశుభ్రతను కాపాడాలని,ఫైళ్లను క్రమపద్ధతిలో నిర్దేశిత ప్రదేశాల్లో ఉంచాలని,ప్రతి ఒక్కరు బాధ్యతాయుతంగా, క్రమశిక్షణతో విధులు నిర్వహించాలని , విధులలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే చర్యలు తప్పవని సూచించారు. పోలీస్ శాఖ వినియోగిస్తున్న ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంపై అధికారులు , సిబ్బందికి పూర్తి అవగాహన ఉండాలన్నారు. విలేజ్ పోలీసింగ్ లో భాగంగా పోలీస్ అధికారులు, సిబ్బంది తరచూ గ్రామాలు పర్యటిస్తూ ప్రజలతో సత్సంబంధాలు కొనసాగిస్తు ఇన్ఫర్మేషన్ వ్యవస్థను మరింత పటిష్టం చేయాలని,అలాగే మహిళల భద్రత, సైబర్ నేరాల నివారణ, మాదక ద్రవ్యాల నిర్మూలన మరియు వాటి వల్ల కలిగే అనర్థాలపై అవగాహన కల్పించాలన్నారు. వివిధ ప్రాంతాల నుంచి వేములవాడకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా స్టేషన్ పరిధిలో, ముఖ్యంగా దేవాలయ పరిసరాల్లో విజిబుల్ పోలీసింగ్‌ను మరింత పటిష్ఠంగా అమలు చేస్తూ పెట్రోలింగ్‌ను ముమ్మరం చేయాలని అధికారులను ఆదేశించారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టి, ట్రాఫిక్ నిర్వహణను సమర్థవంతంగా చేపట్టాలని ఆదేశించారు. అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తుల పట్ల,రౌడి షీటర్ల పట్ల కఠినంగా వ్యవహరిస్తూ, వారి కార్యకలాపాలపై నిరంతరం నిఘా ఉంచాలని, చట్టవ్యతిరేక కార్యక్రమాలైన గంజాయి , పేకాట,పిడియాస్ రైస్, మొదలగు వాటిపై ప్రత్యేక దృష్టి సారించి వాటి నివారణకు పటిష్టమైన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అనంతరం పోలీస్ స్టేషన్ ఆవరణలో డిఎస్పీ, సి.ఐ, సిబ్బందితో కలసి మొక్కలు నాటారు. ఎస్పీ వెంట డిఎస్పీ శ్రీనివాసులు, సి.ఐ వీరప్రసాద్, ఎస్.ఐ లు ప్రేమనందం, శ్రీనివాస్, ట్రాఫిక్ ఆర్.ఎస్.ఐ రాజు, సిబ్బంది ఉన్నారు

# నాగాయపల్లిలో విషాదం.. ఫిట్స్‌తో 30 ఏళ్ల యువకుడి ఆకస్మిక మరణం

వేములవాడ/ప్రజాదివాస్ జూలై 28



వేములవాడ రూరల్ మండలం నాగాయపల్లి గ్రామంలో విషాద ఛాయలు అలముకున్నాయి. గ్రామానికి చెందిన చెట్టిపల్లి శ్రీకాంత్ (30) అనే యువకుడు ఫిట్స్‌తో ఆకస్మికంగా మృతిచెందాడు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం... అవివాహితుడైన శ్రీకాంత్ ఒక్కసారిగా స్పృహ తప్పి పడిపోవడంతో గమనించిన కుటుంబ సభ్యులు, స్థానికులు వెంటనే అతడిని చికిత్స నిమిత్తం వేములవాడలోని ఏరియా ఆసుపత్రికి తరలించారు. అయితే ఆసుపత్రికి చేరుకునేలోపే శ్రీకాంత్ మార్గమధ్యలో మృతిచెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు. చేతికి అందిన కొడుకు హఠాన్మరణం చెందడంతో ఆయన తల్లి రాజేశ్వరి కన్నీరుమున్నీరుగా విలపిస్తోంది. యువకుడి మృతితో నాగాయపల్లి గ్రామంలో తీవ్ర శోకసంద్రం నెలకొంది.

# గూడెం అన్నపూర్ణ ఫౌండేషన్ కు

**- 2026 బెస్ట్ సోషల్ వర్క్ నేషనల్ అవార్డుకు ఎంపిక**
**- మంత్రి వడ్లూరు లక్ష్మణ్ కుమార్ చేతుల మీదుగా అందజేత**



ముస్తాబాద్/ జులై 28 ప్రజా దివాస్

రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలం గూడెం గ్రామానికి చెందిన అన్నపూర్ణమ్మ ఫౌండేషన్కు హైదరాబాదులోని సుందరయ్య విజ్ఞాన కేంద్రం బహుజన సాహితీ అకాడమీలో ఆధ్వర్యంలో అన్నపూర్ణమ్మ ఫౌండేషన్ కు బెస్ట్ సోషల్ వర్కర్ నేషనల్ అవార్డు ఫౌండేషన్ నిర్వాహకులు కుర్ర సావిత్రి గొప్ప విజయలక్ష్మి బొప్ప పద్మలత మద్దివేణి స్వరూప పిల్లల మరి విజయ లకు బహుజన సాహితీ అకాడమీ ప్రెసిడెంట్ నల్ల రాధాకృష్ణ నేషనల్ జనరల్ సెక్యూరిటీ డాక్టర్ యు సుబ్రహ్మణ్యం ముఖ్యఅతిథి వడ్లూరి లక్ష్మణ్ కుమార్ తెలంగాణ రాష్ట్ర సాంఘిక సంక్షేమ మంత్రి చేతుల మీదుగా ఫౌండేషన్ సభ్యులు బెస్ట్ సోషల్ వర్కర్ నేషనల్ అవార్డు2026 తీసుకోవడం జరిగింది ఈ సందర్భంగా కుర్ర సావిత్రి మాట్లాడుతూ ఈ సందర్భంగా ప్రజాసేవలో అంకితభావంతో సేవా కార్యక్రమాలను ప్రజలకు అందించినప్పుడు సేవ కార్యక్రమాలు ప్రజలకు అందించినప్పుడు ఆకలితో అలమటించే వారికి మేము అండగా ఉన్నామని నిత్యం ప్రజల అధికారుల ప్రజాప్రతినిధుల అండదండలతో సేవా కార్యక్రమాలు చేయడం అందుకు నిదర్శనంగా మా సేవను గుర్తించి మాకు అవార్డును అందించడం ఇది ప్రజల యొక్క సేవ ఫలితమే ఈ అవార్డు అన్నారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రి సాంఘిక సంక్షేమ శాఖ వడ్లూరి లక్ష్మణ్ కుమార్ బహుజన సాహిత్య అకాడమీ చైర్మన్ నల్ల రాధాకృష్ణ గూడెం ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు

# అనాధలైన చిన్నారులకు అండగా నిలిచిన ముదిరాజ్ సంఘం

ముస్తాబాద్/ జులై 28 ప్రజా దివాస్

రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండల కేంద్రంలో గల ముదిరాజ్ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో పోతుగల్ గ్రామానికి చెందిన జిల్లెల్ల వెంకటేష్ గత కొద్దికాలం నుండి కిడ్నీ వ్యాధి సమస్యతో బాధపడుతూ ఈనెల 26 తేదీన మరణించడం జరిగింది గతంలో తల్లి క్యాన్సర్ తో మరణించడం తండ్రి కిడ్నీ సమస్యతో మరణ వార్త విన్నా చిన్నారులు దిక్కు లేని స్థితిలో అయోమయ పరిస్థితుల్లో ఉండడం తల్లిదండ్రులను కోల్పోయిన అనాధలు ముగ్గురు ఆడపిల్లలే శ్రీవాణి రమ్య సామ్యఆ ఆడపిల్లలకు ముదిరాజ్ సంక్షేమ సంఘం 5000.రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందజేయడం జరిగింది ఈ సందర్భంగా సంఘ సభ్యులు మండల అధ్యక్షులు పిట్లవిట్టల్ మండల ప్రధాన కార్యదర్శి జెల శ్రీకాంత్ ఉపాధ్యక్షులు విద్యాధర్ సహాయ కార్యదర్శి గీస బిక్షపతి మాట్లాడుతూ ఆ చిన్నారులకు ఎలాంటి ఆస్తిపాస్తులు లేవు కాబట్టి ఇప్పుడున్న ప్రభుత్వం ఆ చిన్నారులకు చదువుకు తగిన ఉద్యోగ భద్రత కల్పించాలని అదేవిధంగా తల్లిదండ్రులకు ఎలాంటి ఇన్సూరెన్స్ పాలసీ లేవని ఆ చిన్నారులకు ఆర్థిక సాయం అందించాలని కుల బాంధవులకు మరియు



ప్రభుత్వానికి వేడుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు సహాయ కార్యదర్శి చికోడు నర్సింలు బోయిని గంగాధర్ ఆవునూరు పిట్ల రాజు పోతుగల్ గ్రామ పెద్దలు గీస శంకర్ ముస్తాబాద్ గ్రామ పెద్దలు రాములు ఇరువురు కమిటీ సభ్యులు పాల్గొనడం జరిగింది

## అర్హులందరికీ ఓటు హక్కు లభించేలా చూడాలి SIR కార్యక్రమంపై అప్రమత్తంగా ఉండాలి: చల్మెడ



వేములవాడ/ప్రజాదివాస్ జూలై 28

ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత కీలకమని, ప్రత్యేక ఓటర్ల సంక్షిప్త సవరణ (ా×=) కార్యక్రమంపై అప్రమత్తంగా ఉంటూ అర్హులందరికీ ఓటు లభించేలా శ్రమించాలని బిఆర్ఎస్ వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జ్ చల్మెడ లక్ష్మీనరసింహారావు పిలుపునిచ్చారు. వేములవాడ మున్సిపల్ పరిధిలోని 8వ వార్డు నుంచి 28వ వార్డు వరకు ఉన్న పోలింగ్ బూత్ ఏజెంట్లు, నాయకులతో మంగళవారం ఆయన ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. ఓటర్ల జాబితాపై బూత్ లెవెల్ ఏజెంట్లకు పూర్తి అవగాహన ఉండాలని, బూత్ లెవెల్ అధికారులతో సమన్వయం చేసుకుంటూ అర్హులందరికీ ఓటు హక్కు కల్పించేలా చూడాలన్నారు. ఆగస్టు 3వ తేదీతో గడువు ముగుస్తున్నందున, ఆలోపే నమోదు ప్రక్రియ పూర్తయ్యేలా కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పట్టణ సీనియర్ నాయకులు, మాజీ కౌన్సిలర్లు, వార్డు సభ్యులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బీజేపీ యువమోర్చా నాయకుల ముందస్తు అరెస్టులను తీవ్రంగా ఖండిస్తున్నాం అర్బన్ మండల అధ్యక్షుడు బుర్ర శేఖర్ గౌడ్

- ప్రజాస్వామ్యంలో నిరసన తెలిపే హక్కును హరించే ప్రయత్నాలు ఫలించవు
- ప్రజా సమస్యలపై బీజేపీ పోరాటం కొనసాగుతుంది




వేములవాడ/ప్రజాదివాస్ జూలై 28

వేములవాడ: బీజేపీ యువమోర్చా నాయకులను ముందస్తుగా అరెస్టు చేసి పోలీస్ స్టేషన్లకు తరలించడం ప్రభుత్వ వైఫల్యాలకు నిదర్శనమని బీజేపీ వేములవాడ అర్బన్ మండల అధ్యక్షుడు బుర్ర శేఖర్ గౌడ్ విమర్శించారు.ప్రజాస్వామ్య వ్యవస్థలో నిరసన తెలిపే హక్కు ప్రతి పౌరుడికి రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కు అని ఆయన పేర్కొన్నారు. యువమోర్చా నాయకులు నిరసన కార్యక్రమాలు చేపట్టాలని నిర్ణయించుకున్న నేపథ్యంలో వారిని ముందస్తుగా అరెస్టు చేయడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని అన్నారు.ప్రభుత్వం ఎన్ని ముందస్తు అరెస్టులు చేసినా, ఎన్ని ఆంక్షలు విధించినా బీజేపీ నాయకత్వం, కార్యకర్తలు ప్రజా సమస్యలపై పోరాటాలు చేయడంలో ఎన్నడూ వెనుకడుగు వేయరని స్పష్టం చేశారు. విద్యార్థులు, యువత, రైతులు, కార్మికులు, ఉద్యోగులు మరియు అన్ని వర్గాల ప్రజల సమస్యలపై బీజేపీ నిరంతరం స్పందిస్తూ ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూనే ఉంటుందని తెలిపారు."అరచేతిని అడ్డం పెట్టి సూర్యకాంతిని ఆపలేరు" అని పేర్కొంటూ, ప్రజల పక్షాన పోరాడే తమ సంకల్పాన్ని ఎవరూ అడ్డుకోలేరన్నారు. ఇప్పటివరకు అనేక ప్రజా ఉద్యమాలు, పోరాటాలకు బీజేపీ నాయకత్వం వహించిందని, రానున్న రోజుల్లో తెలంగాణలో మరింత ఉత్సాహంగా ప్రజా సమస్యలపై పోరాటాలు కొనసాగిస్తామని వెల్లడించారు బుర్ర శేఖర్ గౌడ్మండల అధ్యక్షులు, వేములవాడ అర్బన్ భారతీయ జనతా పార్టీ

## జిల్లాలో లోన్ వాయిదాలు చెల్లించలేక ట్రాక్టర్ డ్రైవర్ ఆత్మహత్య

- గంభీరావుపేటలో ఆర్థిక ఇబ్బందులతో వ్యక్తి బలవన్మరణం

గంభీరావుపేట మండలం/ ప్రజాదివాస్ జూలై 28



గంభీరావుపేట మండల కేంద్రంలో ఆర్థిక ఇబ్బందులు తాళలేక పిట్ల రాములు (41) అనే ట్రాక్టర్ డ్రైవర్ సీలింగ్ ఫ్యాన్‌కు చీరతో ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. పోలీసుల కథనం ప్రకారం... గంభీరావుపేటకు చెందిన రాములు నాలుగు నెలల క్రితం కరీంనగర్‌లోని ఓ ఫైనాన్స్ కంపెనీ ద్వారా లోన్‌పై ట్రాక్టర్, గడ్డి కట్టల మిషన్‌ను కొనుగోలు చేశాడు. అయితే, సరిపడా పని లభించకపోవడంతో లోన్ వాయిదాలు (కిస్తీలు) చెల్లించలేకపోయాడు. కిస్తీలు కట్టకపోతే ఫైనాన్స్ నిర్వాహకులు ట్రాక్టర్‌ను తీసుకెళ్తారనే ఆందోళనతో తీవ్ర మనస్తాపానికి గురయ్యాడు. ఈ క్రమంలో మంగళవారం ఉదయం ముస్తాబాద్ నుంచి గంభీరావుపేటలోని తన ఇంటికి వచ్చిన రాములు, ఇంట్లోని సీలింగ్ ఫ్యాన్‌కు చీరతో ఉరివేసుకున్నాడు. సమాచారం అందుకున్న భార్య హైమావతి ఘటనా స్థలానికి చేరుకుని రాములు మృతిచెందినట్లు గుర్తించింది. ఆర్థిక ఇబ్బందులు, లోన్ వాయిదాలు చెల్లించలేకనే తన భర్త ఆత్మహత్య చేసుకున్నాడని, ఆయన మరణంపై ఎవరిపైనా ఎలాంటి అనుమానం లేదని భార్య ఫిర్యాదు చేసినట్లు పోలీసులు తెలిపారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు జరుపుతున్నట్లు గంభీరావుపేట పోలీసులు

# వరికి బదులుగా ఇతర పంటలు సాగు చేయాలి






- రైతు నేస్తం కార్యక్రమంతో రైతాంగానికి వ్యవసాయ విషయాలపై స్పష్టమైన అవగాహన
- రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు
- వేములవాడ అర్బన్ మండలం మారుపాక రైతు వేదికలో రైతు నేస్తం కార్యక్రమానికి హాజరైన జిల్లా కలెక్టర్

వేములవాడ, జూలై -28ప్రజా దివస్

వరికి బదులుగా రైతులు ఇతర పంటలు సాగు చేయాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పిలుపు నిచ్చారు.రైతు నేస్తం 100వ ఎపిసోడ్ సందర్భంగా ప్రత్యేక కార్యక్రమం హైదరాబాద్ నుంచి, మంగళవారం మంత్రి వ్యవసాయ శాఖ ఉన్నతాధికారులతో కలిసి అన్ని జిల్లాల్లోని మండలాల రైతు వేదికల ద్వారా అధికారులు, రైతులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించగా, వేములవాడ అర్బన్ మండలం మారుపాక రైతు వేదిక నుంచి జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ, వ్యవసాయాన్ని సులభంగా, లాభసాటిగా మార్చేందుకు సాంకేతికతను వ్యవసాయ రంగానికి జోడించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని వివరించారు. ప్రస్తుత వాతావరణ పరిస్థితుల దృష్ట్యా ఆరుతడి పంటలు సాగు చేయాలన్నారు. ఉద్యానవన పంటల సాగుపై రైతులు దృష్టి పెట్టాలని సూచించారు.ఆయిల్ పామ్ పంటల సాగు వల్ల అధిక లాభాలు వస్తాయని వివరించారు. నేల స్వభావం, నీటి లభ్యత, దిగుబడి, మార్కెటింగ్ సౌకర్యం, తదితర అంశాలను దృష్టిలో ఉంచుకొని రైతులు పంటలు సాగు చేయాలని పిలుపు నిచ్చారు. ప్రతి రైతు పంట మార్పిడి విధానాలు పాటించాలని పేర్కొన్నారు. మోతాదుకు మించి ఎరువులను వాడరాదని తెలిపారు.రైతు నేస్తం కార్యక్రమం ద్వారా ప్రపంచ సమాచారాన్ని మొత్తం రైతు ముంగిట్లో అందుబాటులో పెడుతున్నామని తెలిపారు. మున్ముందు రైతులు పెద్ద సంఖ్యలో రైతు నేస్తం కార్యక్రమంలో పాల్గొనేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. రైతు నేస్తం కార్యక్రమం ద్వారా అధికారులు, వ్యవసాయ శాస్త్రవేత్తల ద్వారా రైతుల్లో పంటలకు సంబంధించి అనేక అంశాలపై అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. మండల స్థాయి వ్యవసాయ అధికారులంతా తప్పనిసరి ప్రతిరోజు రైతుల మధ్య ఉండాలని స్పష్టం చేశారు.మంత్రితో నేరుగా, మండలాల నుంచి రైతువేదికల ద్వారా వీడియో కాన్ఫరెన్స్ ద్వారా హాజరైన పలువురు రైతులు మాట్లాడుతూ, వారు అవలంబించిన పంట మార్పిడి విధానాలు, పొందిన లబ్ధి వివరాలు పంచుకున్నారు.పలువురు ఆదర్శ రైతులను మంత్రి సన్మానించారు.ఈ సందర్భంగా రాజన్న సిరిసిల్ల జిల్లాలోని పలువురు ఆదర్శ రైతులను జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ సన్మానించారు. వారు ఏ ఏ పంటలు సాగు చేస్తున్నారో ఆరా తీశారు. అనంతరం మారుపాక రైతు వేదికలో జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ..ఎల్ నినో ప్రభావంతో వర్షాలు తక్కువగా కురిసే అవకాశం ఉందని, భూగర్భ జలాలు తగ్గుతున్నాయని వెల్లడించారు. జిల్లాలో గత ఏడాదితో పోలిస్తే ఈ ఏడాది 36 శాతం వర్షపాతం తక్కువగా నమోదు అయిందని తెలిపారు. వేములవాడ అర్బన్ మండలంలో 20 మీటర్ల లోతులోకి వెళ్ళాయని పేర్కొన్నారు. జిల్లాలోని ఎగువ మానేరు, శ్రీ రాజరాజేశ్వర (మిడ్ మానేరు), మల్కపేట, అన్నపూర్ణ రిజర్వాయర్లలో ఉన్న నీరు తాగునీటికి సరిపోతుందని తెలిపారు. ప్రస్తుత వాతావరణ పరిస్థితుల్లో వరి సాగు చేయవద్దని సూచించారు. మార్కెట్ డిమాండ్, నేలకు అనుకూలమైన పంటలు సాగు చేయాలని పిలుపు నిచ్చారు. సిద్దిపేట జిల్లా నర్మెట్ట వద్ద ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ అందుబాటులోకి వచ్చిందని, సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించారని గుర్తు చేశారు. ఆయిల్ పామ్ సాగు చేస్తే మూడు ఏండ్ల తర్వాత దిగుబడి వస్తుందని వివరించారు. అలాగే రాగులు, సజ్జలు, కొర్రలు, జొన్నలు, నువ్వులు, మొక్కజొన్న పంటలు ఇప్పటికీ వేయవచ్చని వెల్లడించారు. రైతులకు కావలసిన విత్తనాలు సిద్ధంగా ఉంచాలని అధికారులను ఆదేశించారు. తెలంగాణ జలసిరి కింద బోర్ వెల్స్ రీచార్జ్ పనులు, పామ్ పాండ్స్ నిర్మాణాలు, ఇతర జల సంరక్షణ పనులు ముమ్మరంగా చేయించాలని ఆదేశించారు. ప్రతి వర్షం నీటి బొట్టును ఒడిసి పట్టాలని పిలుపు నిచ్చారు. ఇప్పుడు వర్షాకాలంలో నీటిని కాపాడితే రానున్న రబీ సీజన్లో ఇబ్బందులు రావని తెలిపారు. వర్షాకాలం నేపథ్యంలో సీజనల్ వ్యాధులు

# పోక్సో నేరాలపై జిల్లా పోలీసుల ఉక్కుపాదం.

- పోక్సో కేసులలో దర్యాప్తు ముమ్మరం..నిందుతులకు వరుస కఠిన శిక్షలు.
- సమర్ధ దర్యాప్తు.. వేగవంతమైన విచారణ..పోక్సో కేసులో నిందితుడికి 20 ఏళ్ల శిక్షతో సంచలన తీర్పు.
- నిందుతుని శిక్ష పడటంలో కృషి చేసిన అధికారులను, పిపి , సిబ్బందిని అభినందించిన జిల్లా ఎస్పీ.



రాజన్న సిరిసిల్ల జిల్లా జూలై 28 ప్రజా దివాస్

సిరిసిల్ల పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన మైనర్ బాలిక పై లైంగిక వేధింపుల (పోక్సో) కేసులో నిందితుడుకి 20 సంవత్సరాలు జైలు శిక్ష, 2000/- రూ. జరిమానా విధిస్తు సిరిసిల్లా పోక్సో కోర్టు న్యాయమూర్తి రాధిక జైస్వాల్ మంగళవారం తీర్పు వెల్లడించినట్లు జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే తెలిపారు.కేసు వివరాలు...సిరిసిల్ల కి చెందిన బుర్లా చంద్ర శేఖర్ అనే వ్యక్తి సిరిసిల్ల కి చెందిన ఒక మైనర్ బాలికను లైంగిక వేధింపులకు గురి చేయగా, బాలిక యొక్క తల్లి పిర్యాదు మేరకు సిరిసిల్ల పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేసి అప్పటి సిరిసిల్ల డీఎస్పీ చంద్రశేఖర్ రెడ్డి దర్యాప్తు అనంతరం నిందితుడిని రిమాండ్ కి తరలించి కోర్టులో చార్జిషీట్ దాఖలు చేసారు.కోర్టు తీర్పు..కోర్టు విచారణలో భాగంగా అదనపు ఎస్పీ చంద్రయ్య పర్యవేక్షణలో కోర్టు మానిటరింగ్ ఎస్.ఐ లు రవీందర్ నాయుడు, శ్రవణ్ ఆధ్వర్యంలో కోర్టు కానిస్టేబుల్ జనార్ధన్,కోర్టు మానిటరింగ్ కానిస్టేబుల్ నవీన్,పొక్సో కోర్టు కానిస్టేబుల్ వెన్నెల కోర్టులో 15 మంది సాక్షులను ప్రవేశపెట్టగా ప్రాసిక్యూషన్ తరుపున పబ్లిక్ ప్రాసిక్యూటర్ రజినీకాంత్ వాదించగా, శాస్త్రీయ ఆధారాలు, సాక్ష్యాలు పరిశీలీశీచిన న్యాయమూర్తి నేరము రుజువు కావడంతో నిందితుడైన బుర్లా చంద్ర శేఖర్ కి 20 సంవత్సరాలు జైలు శిక్ష,రూ. 2000 జరిమాన విధించారు.పోక్సో కేసుల్లో జిల్లా పోలీసులు సమర్థవంతమైన దర్యాప్తు చేపట్టి, ప్రాసిక్యూషన్ సమన్వయంతో వేగవంతమైన విచారణ జరిపిస్తూ నిందితులకు వరుసగా కఠిన శిక్షలు పడేలా చర్యలు తీసుకుంటున్నారు.నేరం చేసిన వారు ఎవరైనా చట్టం నుంచి తప్పించుకోలేరని, కఠిన శిక్షల ద్వారానే సమాజంలో మార్పు సాధ్యమవుతుందని జిల్లా ఎస్పీ తెలిపారు.ఈకేసులో పకడ్బంధిగా దర్యాప్తు జరిపి నిందితుడికి శిక్ష పడేలా కృషి చెసిన అప్పటి విచారణ అధికారి డీఎస్పీ చంద్రశేఖర్ రెడ్డి , ప్రస్తుత డిఎస్పీ నాగేంద్రచారి,ప్రస్తుత సి.ఐ శ్రీనివాస్, పబ్లిక్ ప్రాసిక్యూటర్ రజినీకాంత్,కోర్టు మానిటరిశీగ్ ఎస్.ఐ లు రవీందర్ నాయుడు,శ్రవణ్, కోర్టు కానిస్టేబుల్ జనార్దన్,కోర్టు మానిటరింగ్ కానిస్టేబుల్ నవీన్,పొక్సో కోర్టు కానిస్టేబుల్ వెన్నెల లను జిల్లా ఎస్పీ అభినందిచారు.

# జగిత్యాల జిల్లా కేంద్రంలో తప్పిన పెను ప్రమాదం

- ప్రైవేట్ పాఠశాల బస్సును ఢీకొట్టిన ఆర్టీసీ అద్దె బస్సు... ఊపిరి పీల్చుకున్న విద్యార్థులు



జగిత్యాల జిల్లా/ ప్రజాదివాస్ జూలై 28

జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఫారెస్ట్ ఆఫీస్ సమీపంలో తృటీలో పెను ప్రమాదం తప్పింది. ఒక ప్రైవేటు పాఠశాలకు చెందిన విద్యార్థుల బస్సును ఆర్టీసీ అద్దె బస్సు వెనుక నుండి ఢీకొట్టింది.ప్రమాద సమయంలో పాఠశాల బస్సులో పలువురు విద్యార్థులు ఉన్నారు. అయితే, డ్రైవర్ అప్రమత్తత, వేగం తక్కువగా ఉండటంతో ఎవరికీ ఎలాంటి గాయాలు కాకపోవడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. విషయం తెలిసిన వెంటనే విద్యార్థుల తల్లిదండ్రులు తీవ్ర ఆందోళనకు గురైనప్పటికీ, పిల్లలంతా క్షేమంగా ఉన్నారని తెలుసుకుని ఉపశమనం పొందారు. స్థానిక పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని వివరాలు సేకరిస్తున్నారు.

# కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ లలో నకిలీ ధృవీకరణ పత్రాల వ్యవహారం ముగ్గురు నిందితుల అరెస్ట్..

**-నకిలీ అధికారిక రబ్బరు ముద్రలు, కంప్యూటర్ పరికరాలు,**
**-జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర**

ప్రజాదివాస్

కళ్యాణలక్ష్మి షాదీ ముబారక్ పథకాలలో నకిలీ ధృవీకరణ పత్రాల వ్యవహారం ఛేదన ముగ్గురు నిందితుల అరెస్ట్ నకిలీ అధికారిక రబ్బరు ముద్రలు, కంప్యూటర్ పరికరాలు, డిజిటల్ ఆధారాలు స్వాధీనం ప్రభుత్వ సంక్షేమ పథకాల దుర్వినియోగానికి పాల్పడితే కఠిన చర్యలు తప్పవు, జిల్లా ఎస్పి యం రాజేష్ చంద్ర ఐపిఎస్ వెల్లడి తేదీ 22.07.2026 నాడు ప్రభుత్వ జిల్లా ఆసుపత్రి, కామారెడ్డిలో ఆర్ ఎం ఓ గా విధులు నిర్వహిస్తున్న డా. చందారి సంతోష్ తన పేరుతో అధికారిక హోదాతో జారీ చేసినట్లుగా కనిపించే వయస్సు ధృవీకరణ పత్రాలు, మొదటి వివాహ ధృవీకరణ పత్రాలపై తనకు ఎలాంటి సంబంధం లేకుండా నకిలీ సంతకాలు చేయడంతో పాటు తన అధికారిక రబ్బరు ముద్రను దుర్వినియోగం చేసి, వాటిని కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ ప్రభుత్వ సంక్షేమ పథకాల కింద ఆర్థిక సహాయం పొందేందుకు ఉపయోగిస్తున్నారని ఫిర్యాదు చేయగా, కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించడం జరిగింది.జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర, ఐపీఎస్ ఆదేశాల మేరకు, కామారెడ్డి డీఎస్పీ మధుసూదన్ పర్యవేక్షణలో, కామారెడ్డి టౌన్ పోలీస్ స్టేషన్ ఎస్‌హెచ్‌ఓ నరహరి యస్ఐ పోలీసు సిబ్బందితో ప్రత్యేకంగా రెండు దర్యాప్తు బృందాలను ఏర్పాటు చేసి, కేసును అన్ని కోణాల్లో సాంకేతికంగా విచారించారు. ప్రభుత్వ వైద్యాధికారుల సంతకాలు, అధికారిక రబ్బరు ముద్రలను నకిలీగా ఉపయోగిస్తూ ప్రభుత్వ సంక్షేమ పథకాల కోసం దరఖాస్తులు సిద్ధం చేస్తున్న వ్యక్తులను గుర్తించేందుకు సంబంధిత పత్రాలు, డిజిటల్ రికార్డులు, సాంకేతిక ఆధారాలు మరియు ఇతర సమాచారాన్ని సేకరిస్తూ విస్తృత దర్యాప్తు చేపట్టారు.దర్యాప్తులో లభించిన విశ్వసనీయ సమాచారం మేరకు పోలీసులు భిక్కనూర్ గ్రామంలోని లహరి జిరాక్స్ అండ్ ఆన్‌లైన్ సెంటర్ వద్ద తనిఖీలు నిర్వహించారు. అనంతరం ఈ నేరంలో ప్రమేయం ఉన్న ముగ్గురు నిందితులను అదుపులోకి తీసుకొని, విచారించగా వారు నేరాన్ని ఒప్పుకున్నారు. కేసు వివరలో కీ వెళ్తే దర్యాప్తులో వెలుగులోకి వచ్చిన వివరాల ప్రకారం, ప్రధాన నిందితులు తోడెంగల రాజా నరేందర్, తోడెంగల రాజలింగం భిక్కనూర్‌లో నిర్వహిస్తున్న ఆన్‌లైన్ సేవా కేంద్రం ద్వారా కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాల కోసం దరఖాస్తు చేసుకునే వ్యక్తుల నుంచి వివాహ పత్రికలు, ఆధార్ కార్డులు, కుల, ఆదాయ, నివాస ధృవీకరణ పత్రాలు మరియు ఇతర అవసరమైన పత్రాలను సేకరించి, ప్రతి దరఖాస్తుకు రూ.4,500 నుంచి రూ.5,000 వరకు సేవా రుసుము వసూలు చేసేవారు.అనంతరం ప్రభుత్వ జిల్లా ఆసుపత్రిలో ఔట్‌సోర్సింగ్ ఉద్యోగిగా పనిచేస్తున్న బోయిని ప్రసాద్తో కుమ్మక్కై, ప్రభుత్వ వైద్యాధికారుల అసలు సంతకాలు పొందకుండా వారి పేర్లతో నకిలీ సంతకాలు చేసి, నకిలీ అధికారిక రబ్బరు ముద్రలు వేయించి వయస్సు ధృవీకరణ పత్రాలు, మొదటి వివాహ ధృవీకరణ పత్రాలు ఇతర అవసరమైన ధృవీకరణ పత్రాలను తయారు చేసేవారు. వాటిని అసలైన ప్రభుత్వ పత్రాలుగా చూపిస్తూ కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాల కింద ఆన్‌లైన్‌లో దరఖాస్తులు సమర్పించి ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలను అక్రమంగా పొందే విధంగా వ్యవహరించినట్లు నిందితుల కంప్యూటర్‌లో నిర్వహించిన పరిశీలన ద్వారా వెల్లడైనది నిందితులు వివరాలు: తోడెంగల రాజా నరేందర్, తండ్రి రాజలింగం, నివాసం: భిక్కనూర్ గ్రామం మండలం, కామారెడ్డి జిల్లా. తోడెంగల రాజలింగం, తండ్రి రాజయ్య, నివాసం భిక్కనూర్ గ్రామం మరియు మండలం, కామారెడ్డి జిల్లా. బోయిని ప్రసాద్, తండ్రి






రామచంద్రం, నివాసం భిక్కనూర్ గ్రామం మండలం, కామారెడ్డి జిల్లా. నిందితులను అరెస్టు చేసి న్యాయస్థానం ముందు హాజరుపరచడం జరుగుతుందని జిల్లా ఎస్పీ తెలిపారు.ఈ వ్యవహారంలో అక్రమంగా సమర్పించిన దరఖాస్తుల సంఖ్య, ప్రభుత్వానికి జరిగిన ఆర్థిక నష్టం, సంబంధిత లబ్ధిదారుల వివరాలు,ఈ నేరంలో మరెవరైనా ప్రమేయం ఉందా అనే కోణంలో దర్యాప్తు కొనసాగుతోంది.స్వాదినం నిండుతుల వద్ద నుండి నేరానికి ఉపయోగించిన కంప్యూటర్ సి పి యూ, అల్ సి డి మానిటర్, కీబోర్డ్, మౌస్, మూడు మొబైల్ ఫోన్లు, నకిలీ అధికారిక రబ్బరు ముద్రలు, స్టాంప్ ప్యాడ్, నకిలీ సంతకాలకు ఉపయోగించిన పెన్నులు, కంప్యూటర్‌లో భద్రపరిచిన దరఖాస్తుల డిజిటల్ రికార్డులు మరియు ఇతర నేర సంబంధిత వస్తువులను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసును సాంకేతిక ఆధారాల సహాయంతో చాకచక్యంగా ఛేదించి నిందితులను అరెస్టు చేసిన కామారెడ్డి డీఎస్పీ మధుసూదన్, కామారెడ్డి టౌన్ పోలీస్ స్టేషన్ ఎస్‌హెచ్‌ఓ నరహరి పోలీసు సిబ్బందిని జిల్లా ఎస్పీ యం.రాజేష్ చంద్ర, ఐ.పి.ఎస్. అభినందించడం జరిగినది.

# ప్రపంచ హెపటైటిస్ దినోత్సవం: సిరిసిల్ల GGHలో అవగాహన ర్యాలీ, వ్యాక్సినేషన్ డ్రైవ్

**- కాలేయ వ్యాధుల నివారణపై చైతన్యం.. ఆరోగ్య సిబ్బందికి ప్రత్యేక హెపటైటిస్-బి టీకా కార్యక్రమం**





రాజన్న సిరిసిల్ల జిల్లా/ప్రజాదివాస్ జూలై 28

ప్రపంచ హెపటైటిస్ దినోత్సవాన్ని పురస్కరించుకుని రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి (++ు)లో మంగళవారం కాలేయ వ్యాధులపై విస్తృత అవగాహన కార్యక్రమం, ర్యాలీతో పాటు హెల్త్ కేర్ వర్కర్లకు ప్రత్యేక హెపటైటిస్-బి వ్యాక్సినేషన్ డ్రైవ్ నిర్వహించారు. ఈ ఏడాది "ఎవజూఖ్ఉఅం: ూవ్'ం దీతీఙుఎ ౫ ఐశీఖఅ" అనే ఇతివృత్తంతో ప్రజల్లో హెపటైటిస్ వ్యాధిపై అవగాహన పెంపొందించే లక్ష్యంతో కార్యక్రమాలు చేపట్టారు.ఈ సందర్భంగా నోడల్ ఆఫీసర్ డాక్టర్ వంశీధర్ గౌడ్ మాట్లాడుతూ, కాలేయాన్ని ప్రభావితం చేసే హెపటైటిస్-బి, హెపటైటిస్-సి వైరస్‌ల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందన్నారు. వ్యాధి లక్షణాలను ప్రారంభ దశలోనే గుర్తించి తక్షణ చికిత్స పొందితే పూర్తిస్థాయిలో కోలుకునే అవకాశం ఉంటుందని తెలిపారు. రోగుల సేవలో నిరంతరం ఉండే ఆరోగ్య సిబ్బంది హెపటైటిస్-బి టీకాను తప్పనిసరిగా తీసుకోవాలని సూచించారు.హెల్త్ కేర్ వర్కర్ల భద్రతను దృష్టిలో ఉంచుకుని ప్రత్యేక వ్యాక్సినేషన్ డ్రైవ్‌తో పాటు హెపటైటిస్ స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించినట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో భాగంగా ఆస్పత్రి ప్రాంగణంలో అవగాహన ర్యాలీ నిర్వహించి, హెపటైటిస్ వ్యాధి కారణాలు, లక్షణాలు, నివారణ చర్యలపై ప్రజలకు వివరించారు.ఈ కార్యక్రమంలో ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ప్రవీణ్ కుమార్, డిప్యూటీ డీఎంహెచ్‌ఓ డాక్టర్ నాగేందర్ బాబు, ఆర్ఎంఓ డాక్టర్ సుమన్ మోహన్ రావు, హెచ్‌వోడీ డాక్టర్ నాగన్న, డాక్టర్ వంశీధర్, నర్సింగ్ సూపరింటెండెంట్, వైద్యాధికారులు, నర్సింగ్ సిబ్బంది, పారామెడికల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బిగ్ హెల్ప్ ఫర్ ఎడ్యుకేషన్ ఫౌండర్ ప్రారంభోత్సవం..

ప్రజాదివాస్

కామారెడ్డి జిల్లా తాడ్వాయి మండలం కృష్ణాజివాడి గ్రామంలో బిగ్ హెల్ప్ ఫర్ ఎడ్యుకేషన్ ఫౌండర్ చైర్మన్ చాంద్ పాషా అమెరికన్ ఎన్నారై ఆధ్వర్యంలో పనిచేస్తున్న "స్వచ్ఛంద సంస్థ" కృష్ణాజివాడి పాఠశాలల్లోని పేద విద్యార్థుల్లో ఉన్న ప్రతిభను వెలికి తీయడానికి బిగ్ హెల్ప్ ఫర్ ఎడ్యుకేషన్ ప్రాజెక్ట్ లో భాగంగా "గోల్డెన్ స్టార్" కార్యక్రమాన్ని ఈరోజు ఘనంగా ప్రారంభించడం జరిగింది. ఈ గోల్డెన్ స్టార్ అవార్డు ప్రధాన ఉద్దేశం పాఠశాలలోని విద్యార్థులకు నిర్వహించే ఎఫ్ ఏ ఎస్సే పరీక్షలలో ప్రతి తరగతిలో ప్రతిభ కనబరిచిన 10 మంది విద్యార్థులకు ప్రతి పరీక్షకు ఒక్కో విద్యార్థికి వంద రూపాయల చొప్పున బహుమతి ప్రధానం చేయడం జరుగుతుందని తెలియజేశారు దీంతో పాఠశాలకు ఐదువేల రూపాయలు నగదుగా ఇవ్వడం జరుగుతుందని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంతో కృష్ణాజివాడి పాఠశాలను దత్తత తీసుకోవడం జరిగింది .భవిష్యత్తులో విద్యార్థుల యొక్క సంక్షేమం వారి యొక్క విద్యాభివృద్ధికి వివిధ కార్యక్రమాలను చేపట్టడం జరుగుతుందని బిగ్ హెల్ప్ ఫర్ ఎడ్యుకేషన్ జోనల్ డైరెక్టర్ అజ్మత్ హుస్సేన్







తెలియచేయడం జరిగింది. ఈ సదుపాయాలతో పాటు భవిష్యత్తులో బాల బాలికల కోసం టాయిలెట్స్ అదేవిధంగా అనాధ పిల్లలకు నెలవారీగా ఖర్చుల కోసశీ ఆర్థిక సహాయం అందించనున్నట్లు తెలిపారు ఈ సంవత్సరం ఎన్ఎంఎంఎస్ ప్రతిభపరీక్ష రాసే విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందించడం జరుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మండల విద్యాశాఖ అధికారి మరియు మన పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి రామస్వామి మాట్లాడుతూ బిగ్ హెల్ప్ ఫర్ ఎడ్యుకేషన్ స్వచ్ఛంద సంస్థ వారు మా పాఠశాలను దత్తత తీసుకోవడం చాలా గర్వకారణం అని తెలియచేయడం జరిగింది . ఈ సందర్భంగా ఫౌండర్ అండ్ చైర్మన్ చాంద్ పాషా కి కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది.దీంతో పాఠశాల లో చదివే ప్రతిభగల విద్యార్థులకు ఆర్థికంగా సహాయం అందించడం స్ఫూర్తిదాయక కార్యక్రమం అని తెలియచేయడం జరిగింది . బిగ్ ఫర్ఎడ్యుకేషన్ దత్తత పాఠశాల జడ్పిహెచ్ఎస్ కృష్ణాజివాడి ప్రాజెక్టు కమిటీ చైర్మన్గా ప్రధానోపాధ్యాయులు రామస్వామి ప్రాజెక్టు డైరెక్టర్గా ఎం హేమంత్ కుమార్ అదేవిధంగా అవార్డు డైరెక్టర్గా గిర్మోబోయి ను నియమిస్తూ అపాయింట్మెంట్ ఆర్డర్లను జోనల్ డైరెక్టర్ అజ్మత్ హుస్సేన్ అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న గ్రామ సర్పంచ్ సుమలత రామ రాజు మాట్లాడుతూ నా పాఠశాలను దత్తత తీసుకోవడం మా ఊరికి గర్వకారణం అని తెలియచేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో లింగంపేట ఎంఈఓ శ్రీ అంజలి రెడ్డి అదేవిధంగా ఎల్లారెడ్డి , గోడ్మేగోన్,సెట్ పల్లిసంగారెడ్డి ప్రధానోపాధ్యాయులు, ఉప సర్పంచ్ రాజశేఖర్ వార్డు మెంబర్ నరేష్, ఏ పి పి సి చైర్మన్ హేమలత పాఠశాల ఉపాధ్యాయ బృందం మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొనడం జరిగింది.
3

# డ్రగ్స్ నియంత్రణకు పటిష్ట చర్యలు చేపట్టాలి

**- అదనపు కలెక్టర్ గడ్డం నగేష్**
**- వివిధ శాఖల అధికారులతో జిల్లాస్థాయి నార్కోటిక్ కంట్రోల్ కమిటీ సమావేశం**



రాజన్న సిరిసిల్ల జిల్లా/ప్రజాదివాస్ జూలై 28

మాదక ద్రవ్యాల వినియోగం, అక్రమ రవాణాను అరికట్టేందుకు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని, ముఖ్యంగా యువత డ్రగ్స్‌కు బానిస కాకుండా అవగాహన కార్యక్రమాలను నిర్వహించాలని అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ అధికారులను ఆదేశించారు.జిల్లాలో మాదక ద్రవ్యాల నియంత్రణకు తీసుకుంటున్న చర్యలు, డ్రగ్స్ వినియోగం నివారణ, అక్రమ రవాణా కట్టడి, యువతలో అవగాహన కల్పించే అంశాలపై అదనపు ఎస్పీ చంద్రయ్యతో కలిసి సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో మంగళవారం జిల్లా స్థాయి నార్కోటిక్ కంట్రోల్ కమిటీ సమావేశాన్ని అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లాలో మాదక ద్రవ్యాల నియంత్రణకు సంబంధించి ఇప్పటివరకు చేపట్టిన చర్యలు, నమోదైన ఎన్డీపీఎస్ కేసులు, గంజాయి సాగు, రవాణా, విక్రయాల నియంత్రణకు తీసుకుంటున్న చర్యలను అధికారులు అదనపు కలెక్టర్‌కు వివరించారు. అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ మాట్లాడుతూ డ్రగ్స్ వినియోగం వల్ల కలిగే అనర్థాలపై ప్రజలకు అవగాహన కల్పించడంతో పాటు, మాదక ద్రవ్యాల అక్రమ రవాణా, విక్రయాలపై నిరంతర నిఘా కొనసాగించాలని అన్నారు. సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తూ డ్రగ్స్ నియంత్రణకు చర్యలు చేపట్టాలని సూచించారు. డ్రగ్స్‌కు అలవాటు పడిన వారిని గుర్తించి, వారికి అవసరమైన వైద్య చికిత్స, కౌన్సెలింగ్ అందేలా చర్యలు తీసుకోవాలని వైద్య ఆరోగ్యశాఖ అధికారులను ఆదేశించారు.అనుమానాస్పద ప్రాంతాల్లో పోలీసులు తనిఖీలు నిర్వహించడంతో పాటు, ఇతర శాఖలతో సమన్వయం చేసుకుంటూ డ్రగ్స్ నియంత్రణకు చర్యలు తీసుకోవాలని సూచించారు.సమావేశంలో జిల్లా వైద్యాధికారి ఏంజెలా ఆల్ఫ్రెడ్, జిల్లా ఎక్సైజ్ శాఖ అధికారి హిమశ్రీ, జిల్లా ఇంటర్మీడియట్ అధికారి శరత్, ఫుడ్ ఇన్స్పెక్టర్ అనూష, మున్సిపల్, విద్యా శాఖ, అటవీ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఉగ్రవాయి గ్రామంలో వైద్య శిబిరం..

ప్రజాదివాస్

కామారెడ్డి మండలం దేవునిపల్లి పీహెచ్సీ పరిధిలోని ఉగ్రవాయిలో మంగళవారం వైద్య శిబిరం నిర్వహించినట్లు మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రాంబాయి తెలిపారు. ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న వ్యక్తులకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేసినట్లు చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం జిల్లా వైద్య అధికారుల ఆదేశాల మేరకు గ్రామంలో వైద్య పరీక్షలు నిర్వహించాం జరుగుతున్నాయని తెలిపారు. డయేరియా, టీబీ, మలేరియా వ్యాధులు ప్రబలకుండా వ్యక్తిగత పరిశుభ్రత పాటిస్తూనే పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అవగాహన కల్పించినట్లు పేర్కొన్నారు. ఈ



కార్యక్రమంలో వైద్య సిబ్బంది మరియు ఆశ వర్కర్లు గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# కొత్తగూడెంలో 'ద. న్యూస్' మ్యాగజైన్ ఆవిష్కరణ

**- ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు చేతుల మీదుగా ఆవిష్కరణ**

**- జిల్లా వ్యాప్తంగా పలువురు జర్నలిస్టులు, మీడియా ప్రతినిధులు**

ప్రజాదివాస్

ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు చేతుల మీదుగా 'దా న్యూస్' మ్యాగజైన్‌ను ఘనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా థా మ్యాగజైన్ జిల్లా



కరస్పాండెంట్ నక్క శ్రీనివాస్ కి ఎమ్మెల్యే అభినందనలు తెలియజేస్తూ, ప్రజలకు నిజాయితీతో కూడిన వార్తలను అందిస్తూ సమాజ అభివృద్ధికి మీడియా కీలక పాత్ర పోషించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో దా న్యూస్ మ్యాగజైన్ కరస్పాండెంట్ నక్క వాసు, నిజం న్యూస్ జిల్లా బ్యూరో సత్యనారాయణ, వార్త తరంగాలు జిల్లా బ్యూరో రత్నకుమార్, తెలంగాణ చౌరస్తా జిల్లా బ్యూరో రిషి, మీడియా టుడే రిపోర్టర్ వినోద్ అక్షిత రిపోర్టర్, సతీష్ తో పాటు పలువురు పాత్రికేయులు, మీడియా ప్రతినిధులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా పాల్గొన్న జర్నలిస్టులు మ్యాగజైన్ మరింత ప్రజాదరణ పొందాలని ఆకాంక్షిస్తూ, ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకువచ్చే వార్తలకు ఎల్లప్పుడూ ప్రాధాన్యం ఇవ్వాలని అభిప్రాయపడ్డారు.

# వైభవంగా 100 వ రైతు నేస్తం కార్యక్రమం

ప్రజాదివాస్



మండలంలోని ములకలపల్లి, పూసుగూడెం మరియు జగన్నాధపురం రైతు వేదికలలో ఘనంగా 100 వ ఎపిసోడ్ రైతు నేస్తం కార్యక్రమం నిర్వహించడం జరిగింది. రైతు నేస్తం కార్యక్రమం ప్రతి మంగళవారం ఉదయం 10 గంటల నుండి 11.30 గంటల వరకు నిర్వహించడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాస్త్రవేత్తలు వివిధ పంటలలో ఆధునిక పద్ధతుల గురించి మరియు పంటలలో రైతులు తీసుకోవాల్సిన సస్యరక్షణ చర్యల గురించి వివరిస్తారు. రైతులు కూడా తమకి ఉన్న సందేహాలను శాస్త్ర వేత్తలతో మాట్లాడి నివృత్తు చేసుకోవచ్చును. కలెక్టర్ అంకిత్. పూసుగూడెం రైతువేదికలో 100 వ రైతు నేస్తం కార్యక్రమం హాజరు అవ్వడం జరిగినది. కలెక్టర్ మాట్లాడుతూ రైతులు అందరు రైతు నేస్తం కార్యక్రమంలో వివిధ పంటలలో తమకి ఉన్న సందేహాలను నివృత్తి చేసుకోవాలని మరియు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రైతు నేస్తం కార్యక్రమానికి రెగ్యులర్ గా హాజరు అయినా రైతులను మరియు ఏఈఓ కలెక్టర్ను శాలువా, మెమంటో తో సన్మానిచడం జరిగినది. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి బాబు రావు , జిల్లా ఉద్యానవన అధికారి కిషోర్ , కృషి విజ్ఞాన కేంద్రం ప్రోగ్రాం కోఆర్డినేటర్ భరత్ బ, పూసుగూడెం సర్పంచ్ ధర్మ , సీతారాంపురం సర్పంచ్ రవి , వీకే రామవరం సర్పంచ్ ఆదిలక్ష్మి. మండలం వ్యవసాయ అధికారులు అరుణ్ బాబు, శంభో శంకర్, వ్యవసాయ విస్తరణ అధికారులు సుజాత, రాహుల్, రమేష్, సూరిబాబు మరియు రైతులు హాజరయ్యారు.

# బెల్ట్ షాప్ మూసివేయాలని గ్రామస్థుల వినతి

ప్రజాదివాస్

పుల్కల్ మండలం హమ్యా నాయక్ తండాలో అక్రమంగా నిర్వహిస్తున్న బెల్ట్ షాప్ను మూసివేయాలని కోరుతూ గ్రామస్థులు సర్పంచ్కు వినతిపత్రం



అందించారు. బెల్ట్ షాప్ వల్ల యువత చెడు అలవాట్లకు గురవుతున్నారని, గ్రామంలో శాంతిభద్రతలకు భంగం కలుగుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. మహిళలు, కుటుంబాలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని పేర్కొన్నారు

# బిచ్కుందలో ఆధార్ సెంటర్ లేక ప్రజల అవస్థలు..

**-పక్క మండలాలకు పరుగులు**

**-శాశ్వత ఆధార్ కేంద్రం ఏర్పాటు చేయాలని ప్రజల డిమాండ్**

ప్రజాదివాస్

కామారెడ్డి జిల్లా బిచ్కుంద పట్టణంలో శాశ్వత ఆధార్ నమోదు కేంద్రం లేకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కొత్త ఆధార్ నమోదు, చిరునామా మార్పు, మొబైల్ నంబర్ లింక్, బయోమెట్రిక్ అప్డేట్, పిల్లల ఆధార్ నమోదు వంటి సేవల కోసం తప్పనిసరిగా పక్క మండలాలకు వెళ్లాల్సిన పరిస్థితి నెలకొంది. దీంతో సమయం, డబ్బు వృథా కావడంతో పాటు ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.సమీప మండలాలకే పరిమితమైన సేవలు ప్రస్తుతం బిచ్కుంద పట్టణంలో ప్రభుత్వ ఆధార్ సెంటర్ లేకపోవడంతో ప్రజలు డోంగ్లి, పెద్ద కొడపగల్, పిట్లం, మద్నూర్ తదితర మండలాల్లోని కేంద్రాలను ఆశ్రయిస్తున్నారు. బిచ్కుంద పట్టణంతో పాటు పరిసర 20కిపైగా గ్రామాల ప్రజలు కూడా ఇదే పరిస్థితిని ఎదుర్కొంటున్నారు. సుమారు 30 వేల మందికి పైగా జనాభా ఉన్న ప్రాంతానికి శాశ్వత ఆధార్ కేంద్రం లేకపోవడం పట్ల ప్రజలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.రోజంతా తంటాలే రోజువారీ కూలీలు, విద్యార్థులు, వృద్ధులు, మహిళలు ఆధార్ పనుల కోసం ఉదయం నుంచే ఇతర మండలాలకు వెళ్లాల్సి వస్తోంది. బస్సు ఛార్జీలు భరించడంతో పాటు అక్కడికి వెళ్లిన తర్వాత కూడా గంటల తరబడి క్యూ లైన్లలో వేచి ఉండాల్సి వస్తోంది. ఒక చిన్న పని కోసం రోజంతా సమయం వెచ్చించాల్సి రావడంతో ప్రజలు ఆర్థికంగా కూడా నష్టపోతున్నారు.విద్యార్థులు, చిన్నారులపై ఎక్కువ ప్రభావం పాఠశాలల్లో ప్రవేశాలు, ప్రభుత్వ సంక్షేమ పథకాలు, స్కాలర్‌షిప్‌లు, పరీక్షల నమోదు వంటి అనేక సేవలకు ఆధార్ తప్పనిసరి కావడంతో విద్యార్థులు, వారి తల్లిదండ్రులు మరింత ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. చిన్న పిల్లల బయోమెట్రిక్ నమోదు, ఆధార్ అప్డేట్ కోసం ఇతర ప్రాంతాలకు వెళ్లాల్సి రావడం కుటుంబాలకు అదనపు భారంగా మారింది.ప్రైవేట్ కేంద్రాల్లో అధిక ఫీజుల ఆరోపణలు స్థానికుల కథనం ప్రకారం బిచ్కుందలో బ్యాంకులు, మీ-సేవ కేంద్రాలు ఉన్నప్పటికీ ఆధార్ బయోమెట్రిక్ సేవలు అందుబాటులో లేవని, దీంతో కొంతమంది ప్రైవేట్ నిర్వాహకులు అధిక ఫీజులు వసూలు చేస్తున్నారని ఆరోపిస్తున్నారు. ప్రభుత్వం అధికారిక ఆధార్ కేంద్రాన్ని ఏర్పాటు చేస్తే ప్రజలకు ఈ సమస్యలు తీరుతాయని వారు




అభిప్రాయపడుతున్నారు. ప్రజాప్రతినిధులు స్పందించాలని విజ్ఞప్తి బిచ్కుంద పట్టణంలోని తహసీల్దార్ కార్యాలయం లేదా మున్సిపల్ కార్యాలయంలో శాశ్వత ఆధార్ నమోదు కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని స్థానికులు ఎమ్మెల్యే, జిల్లా కలెక్టర్, సంబంధిత శాఖ అధికారులు, మున్సిపల్ అధికారులను కోరుతున్నారు. మండల కేంద్రంలోనే ఆధార్ సేవలు అందుబాటులోకి తీసుకురావడం ద్వారా వేలాది మంది ప్రజలకు ప్రయోజనం చేకూరుతుందని వారు పేర్కొంటున్నారు.ప్రతి పౌరుడికి అవసరమైన ప్రాథమిక గుర్తింపు సేవ అయిన ఆధార్ నమోదు, అప్డేట్ సౌకర్యం బిచ్కుంద మండల కేంద్రంలోనే అందుబాటులో ఉండేలా ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# డ్రంక్ అండ్ డ్రైవ్‌పై పోలీసుల ఉక్కుపాదం..

**-71 మందికి కోర్టు శిక్షలు 81,500 జరిమానా**

**-10 మందికి ఒక రోజు, 3 మందికి రెండు రోజుల జైలు శిక్ష**

**-మద్యం సేవించి డ్రైవింగ్ చేస్తే జైలు శిక్షతో పాటు జరిమానా తప్పదు**

**-జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర, ఐపీఎస్**




ప్రజాదివాస్

రోడ్డు ప్రమాదాలను నివారించి ప్రజల ప్రాణాలను కాపాడేందుకు కామారెడ్డి జిల్లా పోలీసులు డ్రంక్ అండ్ డ్రైవ్‌పై కఠిన చర్యలు కొనసాగిస్తున్నారు. జిల్లా వ్యాప్తంగా నిర్వహించిన ప్రత్యేక తనిఖీల్లో మద్యం సేవించి వాహనాలు నడుపుతున్న 71 మందిని పోలీసులు గుర్తించి కేసులు నమోదు చేశారు. అనంతరం వారిని న్యాయస్థానంలో హాజరుపరచగా కోర్టు మొత్తం ?81,500 జరిమానా విధించింది.అంతేకాకుండా నిబంధనలను ఉల్లంఘించిన వారిలో 10 మందికి ఒక రోజు జైలు శిక్ష, 3 మందికి రెండు రోజుల జైలు శిక్షతో పాటు జరిమానా విధించడం ద్వారా డ్రంక్ అండ్ డ్రైవ్‌పై చట్టం ఎంత కఠినంగా అమలవుతోందో స్పష్టం చేసింది. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర, ఐపీఎస్ మాట్లాడుతూ, మద్యం సేవించి వాహనం నడపడం అత్యంత ప్రమాదకరమైన చర్య అని హెచ్చరించారు. మద్యం ప్రభావంలో వాహనం నడపడం వల్ల డ్రైవర్ వాహనంపై నియంత్రణ కోల్పోయే అవకాశం ఎక్కువగా ఉంటుందని, దాని ఫలితంగా ప్రాణాంతక రోడ్డు ప్రమాదాలు సంభవించే ప్రమాదం ఉందని తెలిపారు.రోడ్డు ప్రమాదాల కారణంగా అనేక కుటుంబాలు తమ ఆత్మీయులను కోల్పోయి తీవ్ర విషాదంలో మునిగిపోతున్నాయని, క్షణిక నిర్లక్ష్యం జీవితాంతం పశ్చాత్తాపానికి దారితీస్తుందని ఎస్పీ పేర్కొన్నారు. ప్రతి వాహనదారుడు బాధ్యతాయుతంగా వ్యవహరిస్తూ ట్రాఫిక్ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు.ప్రజల ప్రాణ భద్రతే పోలీసు శాఖ ప్రధాన లక్ష్యమని పేర్కొన్న ఎస్పీ, మద్యం సేవించి వాహనాలు నడిపే వారిపై జిల్లా వ్యాప్తంగా డ్రంక్ అండ్ డ్రైవ్ ప్రత్యేక తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని స్పష్టం చేశారు. చట్టాన్ని ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

మద్యం సేవించి వాహనం నడపడం చట్టరీత్యా నేరమని, మీ భద్రతతో పాటు ఇతరుల ప్రాణాల భద్రతను దృష్టిలో ఉంచుకొని ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలను పాటించాలని జిల్లా పోలీసులు ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# రామారెడ్డి సర్వసభ్య సమావేశంలో అధికారుల తీరుపై సర్పంచ్‌ల ఆగ్రహం..

**-ఇందిరమ్మ ఇళ్ల ఎంపికపై స్పష్టత కోరిన ప్రజాప్రతినిధులు**

**-అధికారుల గైర్హాజరుపై తీవ్ర విమర్శలు**

ప్రజాదివాస్

కామారెడ్డి జిల్లా రామారెడ్డి మండల కేంద్రంలో మంగళవారం నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశం సర్పంచ్‌ల ఆగ్రహావేశాల మధ్య వాడివేడిగా సాగింది. గ్రామాల అభివృద్ధికి సంబంధించిన అంశాలపై చర్చించాల్సిన సమావేశం అధికారుల నిర్లక్ష్యం, సమన్వయ లోపంపై ప్రజాప్రతినిధుల విమర్శలతో రణరంగాన్ని తలపించింది. సమావేశానికి పలువురు మండల స్థాయి అధికారులు గైర్హాజరు కావడం, ముందస్తు సమాచారం లేకుండా వ్యవహరించడం పట్ల సర్పంచ్‌లు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ప్రజల సమస్యలను పరిష్కరించాల్సిన వేదికను అధికారులు నిర్లక్ష్యం చేస్తున్నారని మండిపడ్డారు. సమావేశంలో పలువురు సర్పంచ్‌లు మాట్లాడుతూ, ప్రజాప్రతినిధులైన తమకే తగిన గౌరవం ఇవ్వకుండా అధికారులు ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. గ్రామాల్లో ఎదురవుతున్న సమస్యలను చెప్పుకునేందుకు కూడా అవకాశం కల్పించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.ఇందిరమ్మ ఇళ్ల ఎంపికపై గందరగోళం ప్రభుత్వ ప్రతిష్ఠాత్మక పథకమైన ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక అంశం సమావేశంలో ప్రధాన చర్చకు దారితీసింది. లబ్ధిదారుల ఎంపిక బాధ్యత ప్రత్యేక కమిటీలదా, లేక గ్రామ పంచాయతీ పాలకవర్గాలదా అనే అంశంపై సర్పంచ్‌లు అధికారులను ప్రశ్నించారు. దీనిపై స్పష్టమైన సమాధానం రాకపోవడంతో అసంతృప్తి వ్యక్తం చేశారు.అధికారుల సూచనలు సమావేశంలో అధికారులు పలు అభివృద్ధి, సంక్షేమ అంశాలపై సూచనలు చేశారు.రైతులు నష్టపోకుండా ఆరుతడి పంటల సాగుపై గ్రామాల్లో అవగాహన కల్పించాలని సూచించారు.ప్రతి ఇంట్లో తప్పనిసరిగా ఇంకుడు గుంతలు నిర్మించుకోవాలని, నిబంధనల ప్రకారం ప్రభుత్వ ఆర్థిక సహాయం అందుతుందని తెలిపారు.వర్షాకాలంలో విద్యుత్




ప్రమాదాలు నివారించేందుకు గ్రామాల్లో వేలాడుతున్న విద్యుత్ తీగలు లేదా ప్రమాదకర పరిస్థితులు కనిపిస్తే వెంటనే ట్రాన్స్‌కో అధికారులకు సమాచారం అందించాలని సూచించారు. పాల్గొన్న అధికారులు ఈ సమావేశంలో ఎంపీడీఓ నాగేశ్వర్, తహసీల్దార్ ఉమలత, హౌసింగ్ డీఈ సుభాష్, ఏఈ శ్రీజ, వ్యవసాయ అధికారి భానుశ్రీ, ఎంపీవో తిరుపతి రెడ్డి, ఆర్ఐ నరేష్, ఏపీవో ధర్మారెడ్డి, ఏపీఎం పద్మావతి, ట్రాన్స్‌కో ఏఈ సుధాకర్, గ్రామాల సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీని వినతిపత్రం అందజేసిన కడియం కావ్య,శ్రీహరి

**- వరంగల్ ఎంపీ డా.కడియం కావ్య, ఎమ్మెల్యే కడియం శ్రీహరి**

ప్రజాదివాస్

రహదారి మౌలిక వసతుల బలోపేతానికి కేంద్ర సహకారం కోరిన వరంగల్ ఎంపీ డా.కడియం కావ్య, ఎమ్మెల్యే కడియం శ్రీహరి వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గంలో పెండింగ్‌లో ఉన్న కీలక రహదారి అభివృద్ధి పనులకు ఆమోదం తెలపడంతో పాటు జాతీయ రహదారిపై అసంపూర్తిగా ఉన్న సర్వీస్ రోడ్ల నిర్మాణాన్ని వేగవంతం చేయాలని కోరుతూ వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య, మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘన్‌పూర్ శాసనసభ్యులు కడియం శ్రీహరి గారు మంగళవారం కేంద్ర రోడ్డు రవాణా, జాతీయ రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీని న్యూఢిల్లీలో మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రాలు సమర్పించారు.ఈ సందర్భంగా హనుమకొండ జిల్లాలోని కరుణాపురం నుండి పెద్ద పెండ్యాల,నర్సింగరావుపల్లి, ఎలుకుర్తి, ధర్మసాగర్ మండల హెడ్‌క్వార్టర్, దేవునూర్, సోమ దేవరపల్లి, దామెర, ఎల్కతుర్తి మండల హెడ్‌క్వార్టర్ వరకు ఉన్న రోడ్డును విస్తరించి బలోపేతం చేయాల్సిన అవసరాన్ని కేంద్ర మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ప్రధానంగా ఈ రోడ్డు హైదరాబాద్ నుండి కరీంనగర్, సిద్ధిపేటకు వెళ్లే వాహనాలు వరంగల్ వెళ్లే అవసరం లేకుండా 163, 563 జాతీయ రహదారులను అనుసంధానించే కీలక మార్గమని, వేలాది మంది ప్రజలు, రైతులు, విద్యార్థులు, వ్యాపార వర్గాలు నిత్యం వినియోగిస్తున్నారని వివరించారు. పెరుగుతున్న ట్రాఫిక్ అవసరాలకు అనుగుణంగా ఈ రహదారిని అభివృద్ధి చేయడం అత్యవసరమని పేర్కొన్నారు.అలాగే యాదాద్రి--వరంగల్ జాతీయ రహదారి (ఎన్‌హెచ్-163) నాలుగు లైన్ల విస్తరణ సమయంలో పలు గ్రామాల్లో నిర్మించిన సర్వీస్ రోడ్ల మధ్య మిగిలిపోయిన లింకులను పూర్తి చేయాలని కోరారు. నిడిగొండ, రఘునాథపల్లి, చాగల్, ఘన్‌పూర్ స్టేషన్, చిన్నపెండ్యాల, కరుణాపురం గ్రామాల పరిధిలో సర్వీస్ రోడ్లు ఉన్నప్పటికీ వాటి మధ్య అనుసంధానం లేకపోవడంతో స్థానిక ప్రజలు ప్రధాన రహదారినే వినియోగించాల్సి వస్తోందని తెలిపారు. దీనివల్ల ట్రాఫిక్ సమస్యలతో పాటు ప్రమాదాల ముప్పు కూడా పెరుగుతోందని వివరించారు. అవసరమైన భూమి ఇప్పటికే సేకరించిన నేపథ్యంలో మిగిలిన లింకుల నిర్మాణానికి వెంటనే ఆదేశాలు జారీ చేయాలని విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా కేంద్ర రోడ్డు మరియు మౌలిక సదుపాయాల నిధి (సీఆర్ఐఎఫ్) 2025--26 కింద తెలంగాణ ప్రభుత్వం ప్రతిపాదించిన అదనపు రహదారి



అభివృద్ధి పనులకు ఆమోదం తెలపాలని కోరారు. నర్సంపేట--నందిగామ రహదారి విస్తరణ, భట్టుపల్లి--హంటర్ రోడ్ మార్గ అభివృద్ధి పనులు ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని వివరించారు. ఈ ప్రాజెక్టులు అమలైతే గ్రామీణ ప్రాంతాల అనుసంధానం మెరుగుపడటంతో పాటు వ్యవసాయ, వాణిజ్య, పారిశ్రామిక రంగాల అభివృద్ధికి దోహదపడతాయని తెలిపారు.వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ ప్రజల దీర్ఘకాలిక అవసరాలకు సంబంధించిన ఈ ప్రతిపాదనలను సానుకూలంగా పరిశీలించి త్వరితగతిన ఆమోదం తెలపాలని ఎంపీ డాక్టర్ కడియం కావ్య, ఎమ్మెల్యే కడియం శ్రీహరి కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీని కోరారు. వినతులను సానుకూలంగా పరిశీలిస్తామని కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ హామీ ఇచ్చినట్లు వారు పేర్కొన్నారు.

# దుమ్ము, ధూళి, గుంతల రోడ్లతో అవస్థలు..

**-వర్షం పడగానే గుంతల్లో నీరు రాత్రివేళ ప్రమాదాల భయం**

**-బిచ్కుంద పట్టణంలో దెబ్బతిన్న రహదారులు**

**-వెంటనే మరమ్మతులు చేపట్టాలని ప్రజల డిమాండ్**



ప్రజాదివాస్

కామారెడ్డి జిల్లా బిచ్కుంద పట్టణంలోని ప్రధాన రహదారులు పూర్తిగా గుంతలమయంగా మారడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రోజురోజుకూ రోడ్ల పరిస్థితి మరింత దారుణంగా మారుతుండగా, వాహనదారులు, పాదచారులు, వ్యాపారులు నిత్యం ఇబ్బందులు పడుతున్నారు. రోడ్లపై దుమ్ము, ధూళి అధికంగా ఎగిసిపడుతుండటంతో ప్రయాణికులు శ్వాస సంబంధిత సమస్యలు ఎదుర్కొంటున్నారని స్థానికులు చెబుతున్నారు. చిన్నపాటి వర్షం కురిసినా రోడ్లపై ఉన్న గుంతలన్నీ వర్షపు నీటితో నిండిపోతున్నాయి. దీంతో గుంతలు కనిపించక ద్విచక్ర వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారు. ముఖ్యంగా రాత్రి వేళల్లో పరిస్థితి మరింత ప్రమాదకరంగా మారుతోందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.బిచ్కుంద--బాన్సువాడ ప్రధాన రహదారి, బస్ స్టాండ్ ప్రాంతం, మార్కెట్ ప్రాంతంలోని రోడ్లు పూర్తిగా దెబ్బతిన్నాయి. ఈ మార్గాల గుండా ప్రతిరోజూ వేలాది మంది ప్రయాణిస్తుండగా, విద్యార్థులు, రైతులు, ఉద్యోగులు, వ్యాపారులు, రోగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గుంతల కారణంగా వాహనాలు నెమ్మదిగా నడపాల్సి వస్తుండటంతో ట్రాఫిక్ అంతరాయం కూడా ఏర్పడుతోంది. ద్విచక్ర వాహనదారులు గుంతల్లో పడి గాయపడుతున్న ఘటనలు తరచూ జరుగుతున్నాయని స్థానికులు తెలిపారు. రోడ్లపై ఎగిసిపడుతున్న దుమ్ము కారణంగా దుకాణాల్లోకి ధూళి చేరి వ్యాపారాలు దెబ్బతింటున్నాయని వ్యాపారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రోడ్ల దుస్థితి వల్ల పట్టణ ప్రజలు నిత్యం ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు.ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులకు ఎన్నిసార్లు సమస్యను వివరించినా ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. కనీసం తాత్కాలికంగా అయినా పెద్ద గుంతలను మట్టి లేదా కంకరతో పూడ్చి ప్రమాదాలను నివారించాలని, అనంతరం శాశ్వతంగా నాణ్యమైన సీసీ లేదా బీటీ రహదారులను నిర్మించాలని వారు కోరుతున్నారు.వర్షాకాలం మరింత ఉధృతమయ్యేలోపు మున్సిపల్ అధికారులు, ఆర్అండ్‌బీ అధికారులు వెంటనే స్పందించి రోడ్ల మరమ్మత్తు పనులు ప్రారంభించాలని, లేదంటే ప్రజలతో కలిసి ఆందోళన కార్యక్రమాలు చేపడతామని స్థానికులు హెచ్చరించారు. ప్రజల ప్రాణాలకు ముప్పుగా మారిన ఈ రహదారుల సమస్యను అత్యవసరంగా పరిష్కరించాలని వారు విజ్ఞప్తి చేశారు.

# నందిగామ బీజేపీ ఆధ్వర్యంలో బి. ల్. ఏ -2 కార్యకర్తలకు సర్ రెండవ దశ అవగాహన సదస్సు

ప్రజాదివాస్

ఎన్టీఆర్ జిల్లా నందిగామ నియోజకవర్గ బి. ల్ ఏ -1 పోసాని గురునాధం అధ్యక్షతన ప్రత్యేక సమగ్ర సవరణ (సర్ ) రెండవ దశ కార్యక్రమంలో భాగంగా నందిగామలో నియోజకవర్గ బి ల్ ఏ -2 కార్యకర్తల కోసం శిక్షణా కార్యక్రమం నిర్వహించబడింది ఈ కార్యక్రమానికి బీజేపీ రాష్ట్ర కార్యదర్శి మరియు సర్ కోస్తా జోనల్ ఇన్‌ఛార్జ్ శ్రీ మేకల హనుమంతరావు జిల్లా అధ్యక్షుడు అడ్డూరి శ్రీరామ్ మరియు జిల్లా ఇన్‌ఛార్జ్ తాతాజీ హాజరయ్యారు రాబోయే ఆగస్టు నెలలో చేపట్టాల్సిన బాధ్యతల గురించి ముఖ్యంగా సర్ రెండవ దశ కార్యక్రమంలో భాగంగా ఫారమ్ 6 7 మరియు 8 ల వినియోగంపై నాయకులు బి. ల్. ఏ -2 కార్యకర్తలకు సమగ్రమైన దిశానిర్దేశం చేశారు ఈ ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియ యొక్క ముఖ్య ఉద్దేశ్యం స్పష్టమైన



కచ్చితమైన మరియు లోపాలు లేని ఓటర్ల జాబితాను రూపొందించడమేనని వక్తలు చెప్పారు ఓటర్ల వివరాల సరిచూత (వెరిఫికేషన్) ప్రక్రియలో బి. ల్. ఏ -2 కార్యకర్తలందరూ చురుకుగా పాల్గొనాలని అలాగే రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు సన్నద్ధమయ్యే క్రమంలో బూత్ స్థాయిలో బీజేపీ సంస్థాగత నిర్మాణాన్ని బలోపేతం చేయాలని వారు పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి పోరుగండి నరసింహారావు బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు జి. శివకృష్ణరెడ్డి జిల్లా ఓబీసీ మోర్చా ప్రధాన కార్యదర్శి తోర్లికొండ సీతారామయ్య, మార్కెట్ యార్డ్ చైర్మన్ పిట్టల శ్రీదేవి నాయకులు రమాదేవి మునగంటి కామేశ్వరరావు బాలకృష్ణ మహేష్ జక్కన్న వెంకటరావు కేదార్‌నాథ్ శర్మ జైపాల్ రోజా తదితర పార్టీ నాయకులు మరియు బి. ల్. ఏ -2 కార్యకర్తలు పాల్గొన్నారు

# చిన్నారుల అత్యవసర చికిత్సపై 108 ఈఎంటి లకు ప్రత్యేక శిక్షణ

**- రిఫ్రెషర్ ట్రైనింగ్‌లో పీడియాట్రిక్ మాడ్యూల్‌పై సమగ్ర అవగాహన**

**- ఉమ్మడి వరంగల్ జిల్లా 108 ప్రోగ్రాం మేనేజర్ పాటి శివకుమార్..**







నమస్తే ఇందూర్ నర్సంపేట: జులై/28

ఉమ్మడి వరంగల్ జిల్లా 108 అంబులెన్స్ ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్‌లకు నిర్వహిస్తున్న రిఫ్రెషర్ ట్రైనింగ్‌లో భాగంగా పీడియాట్రిక్ మాడ్యూల్6 పై ప్రత్యేక శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నారు. హన్మకొండ కలెక్టరేట్‌లో జరుగుతున్న ఈ శిక్షణలో చిన్నారులకు అత్యవసర పరిస్థితుల్లో అందించాల్సిన ప్రీ-హాస్పిటల్ వైద్య సేవలపై సమగ్ర అవగాహన కల్పిస్తున్నారు.ఈ శిక్షణలో నవజాత శిశువులు, చిన్నారుల్లో శ్వాసకోశ సమస్యలు, మూర్ఛ, జ్వరం, గుండె సంబంధిత అత్యవసర పరిస్థితులు, విషపదార్థాల సేవనం, ప్రమాదాల్లో గాయపడిన చిన్నారులకు అందించాల్సిన ప్రాథమిక చికిత్స, రోగి అంచనా (అసెస్మెంట్ ), ఎయిర్‌వే నిర్వహణ, సిపిఆర్, ప్రాణరక్షణ విధానాలపై నిపుణుల ద్వారా శిక్షణ అందిస్తున్నారు. మారుతున్న వైద్య విధానాలకు అనుగుణంగా ప్రతి ఆరు నెలలకు ఒకసారి నిర్వహించే ఈ రిఫ్రెషర్ ట్రైనింగ్ ద్వారా ఈ ఎం టి ల నైపుణ్యాలు మరింత మెరుగుపడి, అత్యవసర పరిస్థితుల్లో చిన్నారులకు వేగవంతమైన, నాణ్యమైన వైద్య సేవలు అందించేందుకు దోహదపడుతుందని నిర్వాహకులు తెలిపారు.ఈ శిక్షణ కార్యక్రమం ఈఎంఆర్ఐ గ్రీన్ హెల్త్ సర్వీసెస్ ఇన్‌స్ట్రక్టర్ పార్వతమ్మ పర్యవేక్షణలో, ఉమ్మడి వరంగల్ జిల్లా 108 ప్రోగ్రాం మేనేజర్ పాటి శివకుమార్ ఆధ్వర్యంలో కొనసాగుతోంది. కార్యక్రమంలో జిల్లా మేనేజర్లు భరత్, శ్రీనివాస్, రాజుకుమార్, రాజు నాయక్‌తో పాటు ఉమ్మడి వరంగల్ జిల్లాకు చెందిన పలువురు ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్‌లు పాల్గొన్నారు.

# ఆటో డ్రైవర్స్ సమస్యలు తీర్చాలి - ఏఐటీయూసీ డిమాండ్



నమస్తే ఇందూర్. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా. జులై 28

రాష్ట్ర వ్యాప్తంగా ఆటో డ్రైవర్స్ మరియు ప్రైవేట్ మోటార్ వర్కర్స్ సమస్యలను తీర్చాలంటూ రాష్ట్ర ఐఏటియుసి ఆటో ఒ ప్రైవేట్ వర్కర్స్ యూనియన్ ఇచ్చిన ఆర్టిఏ, డిప్యూటీ ట్రాన్స్పోర్ట్ కార్యాలయాల ముందు ధర్నాలు - ఆందోళనల పిలుపులో భాగంగా మంగళవారం అశ్వరావుపేట కేంద్రంలోని ఆర్టిఏ ఆఫీస్ వద్ద ఏఐటియుసి ఆధ్వర్యంలో ఆటో డ్రైవర్లు, ప్రైవేట్ మోటార్ వర్కర్స్ సమస్యలు తీర్చాలంటూ నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ముఖ్యంగా ఆటో డ్రైవర్లకు ఇస్తున్న 12000/- ను తక్షణమే విడుదల చేయాలని, ఆర్టిఏ ఆఫీసులో ఆటోలకు రేడియం స్టిక్కరింగ్ మినహాయించాలని, ఆటో డ్రైవర్లకు సంక్షేమ బోర్డు ను తక్షణమే ఏర్పాటు చేయాలని, ఓలా ఉబర్ రాపిడో స్థానంలో ప్రభుత్వమే ఒక యాప్ ను తీసుకురావాలని, తెలంగాణ రాష్ట్రంలో ఆటోలకు ఈ చలాన్ ను మినహాయించాలని, కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన ఆటో డ్రైవింగ్ లైసెన్స్ సారధి వాహన పోర్టల్ లో ఆటో లైసెన్స్ ను కొనసాగించాలి, పెరిగిన ధరలకు అనుగుణంగా ఆటో మీటర్ చార్జీలు వెంటనే పెంచాలి అంటూ వివిధ డిమాండ్లతో కూడిన మెమోరాండంను సమర్పించడం జరిగింది. అధికారులు ప్రభుత్వం వెంటనే స్పందించి ఆటో డ్రైవర్, ప్రైవేట్ డ్రైవర్ల సమస్యలను తీర్చాలని డిమాండ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి రాష్ట్ర సమితి సభ్యులు షేక్ అబ్బాస్, సిపిఐ జిల్లా సమితి సభ్యులు గన్నిన రామకృష్ణ,ఏఐటియుసి జిల్లా సమితి సభ్యులు పటాన్ జలాల్, ఏఐటియుసి మండల నాయకులు దోమల అనిల్, ముత్తు, బస్టాండ్ ఆటో సెంటర్ యూనియన్ వెంకటేశ్వరరావు, ప్రవీణ్, వెంకన్న, మురార్జీ, రింగ్ రోడ్ సెంటర్ ఆటో యూనియన్ రామకృష్ణ, రాంబాబు ,హరి, మల్లేశ్వరరావు, మరియు ఏఐటియుసి మండల నాయకులు పాల్గొన్నారు...

# ఫారెస్ట్ అధికారుల వేధింపులు తట్టుకోలేక గిరిజన రైతు ఆత్మహత్యాయత్నం..

-బాధిత రైతును పరామర్శించిన సీపీఎం నేతలు
-అధికారిని సస్పెండ్ చేసి క్రిమినల్ కేసు నమోదు చేయాలని డిమాండ్




ప్రజాదివాస్
ఫారెస్ట్ అధికారుల వేధింపులు తట్టుకోలేక రాజంపేట మండలం షేర్ శంకర్ తండాకు చెందిన ఓ గిరిజన రైతు పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన ఘటన కలకలం రేపింది. తీవ్ర అస్వస్థతకు గురైన రైతును వెంటనే ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ఈ ఘటన నేపథ్యంలో సీపీఎం జిల్లా నాయకులు ఆసుపత్రికి వెళ్లి బాధిత రైతును పరామర్శించారు. అనంతరం సీపీఎం జిల్లా కార్యదర్శి కే. చంద్రశేఖర్ మాట్లాడుతూ, ఫారెస్ట్ అధికారి జయశ్రీ వేధింపుల కారణంగానే గిరిజన రైతు ఈ తీవ్ర నిర్ణయం తీసుకోవాల్సి వచ్చిందని ఆరోపించారు. గిరిజన రైతులను బహిరంగంగా బెదిరించడం, "చనిపోండి" అన్నట్టుగా మాట్లాడటం అత్యంత దురదృష్టకరమని, ఇటువంటి అధికారుల వైఖరి ప్రజాస్వామ్యానికి విరుద్ధమని ఆయన విమర్శించారు. ఒకవైపు కేంద్ర ప్రభుత్వం పెద్ద పారిశ్రామిక వర్గాలకు వేల ఎకరాల భూములను లీజుకు ఇస్తూ అడవుల నాశనాన్ని పట్టించుకోవడం లేదని, మరోవైపు జీవనోపాధి కోసం ఒకటి, రెండు ఎకరాల్లో సాగు చేస్తున్న గిరిజన రైతులపై కేసులు పెడతామని బెదిరించడం అన్యాయమని మండిపడ్డారు. ఫారెస్ట్ అధికారుల వేధింపులు తక్షణమే నిలిపివేయాలని, లేనిపక్షంలో గిరిజనులను ఏకం చేసి జిల్లా ఫారెస్ట్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. గిరిజన రైతును బెదిరించినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న ఫారెస్ట్ అధికారి జయశ్రీని వెంటనే సస్పెండ్ చేసి, ఆమెపై క్రిమినల్ కేసు నమోదు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కొత్త నరసింహులు, ముదాం అరుణ్, స్టాలిన్ తదితరులు పాల్గొన్నారు.

# మెడికవర్ ఆస్పత్రిలో అత్యాధునిక చికిత్సపై వైద్యుల అవగాహన

- ప్రాణాపాయ రోగులకు సీఆర్ఆర్టీతో కొత్త ఆశ

ప్రజాదివాస్



ప్రాణాపాయ స్థితిలో ఐసీయూలో చికిత్స పొందుతున్న రోగుల్లో మూత్రపిండాల పనితీరు దెబ్బతిన్నప్పుడు కంటిన్యూస్ రీనల్ రీప్లేస్‌మెంట్ ట్రీట్‌మెంట్ (సీఆర్ఆర్టీ) అత్యంత కీలకంగా ఉపయోగపడుతుందని కరీంనగర్ మెడికవర్ ఆస్పత్రి వైద్యులు తెలిపారు. మంగళవారం ఆస్పత్రిలో సీఆర్ఆర్టీ యంత్రం పనితీరు, దాని ప్రయోజనాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. వైద్యులు మాట్లాడుతూ, సాధారణ డయాలసిస్‌ను తట్టుకోలేని తీవ్ర అనారోగ్య రోగులకు సీఆర్ఆర్టీ మెరుగైన చికిత్సా విధానమని వివరించారు. ఈ విధానంలో 24 గంటల పాటు నిరంతరాయంగా రక్తాన్ని శుద్ధి చేస్తూ శరీరంలోని వ్యర్థాలు, అదనపు ద్రవాలను తొలగించడం ద్వారా గుండె, ఊపిరితిత్తులు, కాలేయం వంటి కీలక అవయవాలపై ఒత్తిడి తగ్గుతుందని తెలిపారు. దీంతో రోగులు కోలుకునే అవకాశాలు మెరుగుపడతాయని పేర్కొన్నారు. మెడికవర్ ఆస్పత్రిలో సీఆర్ఆర్టీ యంత్రాన్ని సమర్థంగా వినియోగించి ప్రాణాపాయ స్థితిలో ఉన్న పలువురు రోగులను వైద్య బృందం కాపాడగలిగిందని వెల్లడించారు. అత్యవసర పరిస్థితుల్లో సకాలంలో సరైన చికిత్స అందిస్తే మెరుగైన ఫలితాలు సాధించవచ్చని తెలిపారు. మెడికవర్ సెంటర్ హెడ్ గుర్రం కిరణ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో నెఫ్రాలజిస్టు డాక్టర్ రాంచందర్, క్రిటికల్ కేర్ నిపుణుడు డాక్టర్ ఉపేందర్ రెడ్డి, ఎమర్జెన్సీ మెడిసిన్ వైద్యుడు డాక్టర్ సత్యనారాయణ, సూపరింటెండెంట్ డాక్టర్ ప్రియాంక, మార్కెటింగ్ మేనేజర్ కోట కర్ణాకర్, మనోజ్, వకీల్ తదితరులు పాల్గొన్నారు.

# స్వాతంత్ర్యం వచ్చి 79 ఏళ్లు అయినా రోడ్డు లేదు వాడి గ్రామ ప్రజల ఆవేదన..

-ఎన్నికల హామీలు అమలు చేయాలని గ్రామస్తుల డిమాండ్

ప్రజాదివాస్
కామారెడ్డి జిల్లా జుక్కల్ నియోజకవర్గంలోని వాడి గ్రామ ప్రజలు ప్రాథమిక రహదారి సౌకర్యం లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. స్వాతంత్ర్యం వచ్చి 79 సంవత్సరాలు పూర్తవుతున్నా తమ గ్రామానికి ఇప్పటికీ సరైన రోడ్డు సౌకర్యం లేకపోవడం దురదృష్టకరమని వారు పేర్కొంటున్నారు. గ్రామానికి వచ్చే ప్రతి ఎన్నికల సమయంలో నాయకులు రోడ్డు నిర్మాణం చేస్తామని హామీలు ఇస్తున్నప్పటికీ, ఎన్నికలు ముగిసిన తర్వాత ఆ హామీలు అమలుకు నోచుకోవడం లేదని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. జుక్కల్ ఎమ్మెల్యే లక్ష్మీకాంతరావు ఎన్నికల ప్రచార సమయంలో గ్రామాన్ని సందర్శించి, వాగుపై వంతెన నిర్మించి గ్రామానికి రహదారి వేయిస్తానని హామీ ఇచ్చారని, అప్పట్లో గ్రామంలో వీడియోలు కూడా చిత్రీకరించారని వారు గుర్తు చేస్తున్నారు. అయితే ఇప్పటి వరకు ఎలాంటి పనులు ప్రారంభం కాలేదని అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. వాడి గ్రామంలో అధిక సంఖ్యలో దళిత కుటుంబాలు నివసిస్తున్నాయని, దళితుల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తామని చెప్పిన నాయకులు తమ గ్రామ సమస్యను పట్టించుకోకపోవడం బాధాకరమని గ్రామస్తులు అంటున్నారు. వర్షాకాలంలో పరిస్థితి మరింత దారుణంగా మారుతుందని, ఎవరైనా అనారోగ్యానికి గురైతే అంబులెన్స్ గ్రామంలోకి రాలేని పరిస్థితి నెలకొంటోందని తెలిపారు. అత్యవసర సమయాల్లో రోగులను ఎడ్లబండిపై తరలించాల్సిన పరిస్థితి ఇప్పటికీ కొనసాగుతోందని వారు వాపోయారు. జహీరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గానికి చెందిన ఎంపీ, జుక్కల్



ఎమ్మెల్యే ఇద్దరూ కాంగ్రెస్ పార్టీకి చెందిన వారేనని, రాష్ట్రంలో కూడా కాంగ్రెస్ ప్రభుత్వమే అధికారంలో ఉన్న నేపథ్యంలో తమ గ్రామానికి వెంటనే రోడ్డు, వంతెన నిర్మాణ పనులు చేపట్టి ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని గ్రామ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు."స్వాతంత్ర్యం వచ్చి 79 ఏళ్లు అయినా మా గ్రామానికి రోడ్డు లేకపోవడం బాధాకరం. ఇకనైనా ప్రభుత్వం స్పందించి మా సమస్యను శాశ్వతంగా పరిష్కరించాలి" అని వాడి గ్రామ ప్రజలు కోరుతున్నారు.

# గురు పౌర్ణమి సందర్భంగా నవనాథ సిద్దుల గుట్టపై అతిపెద్ద రెండవ పిరమిడ్

ప్రజాదివాస్
గురుపౌర్ణమి సందర్భంగా సుప్రసిద్ధ దేవస్థానం సిద్దు లగుట్ట ఆర్మూర్ వద్ద నిర్మించిన తెలంగాణ రాష్ట్రంలో అతిపెద్ద రెండవ పిరమిడ్ శ్రీ నవనాథ సిద్దేశ్వర పిరమిడ్ ధ్యాన మందిరం వద్ద ఈరోజు గురుపౌర్ణమి వేడుకలు అత్యంత ఘనంగా నిర్వహించడం జరిగింది. గురుపౌర్ణమి వేడుకల సందర్భంగా కేదారేశ్వర ఆశ్రమ వ్యవస్థాపకులు కేదార నంద స్వాముల వారు హాజరైనారు. పిరమిడ్ కేంద్రం వద్ద నిర్మించబోయే శ్రీ నవనాథ సిద్దేశ్వర నిత్య అన్నప్రసాద కేంద్రమునకు సిద్దుల గుట్ట ఆలయ కమిటీ సభ్యులచే భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన గురు పౌర్ణమి వేడుకలలో స్వామి స్థితప్రజ్ఞ సరస్వతి, మహేశ్వర మహా పిరమిడ్ ట్రస్టు సెక్రెటరీ మారం శివప్రసాద్ అదేవిధంగా బ్రాహ్మరిషి ప్రేమ్నాథ్ మహేశ్వర మహా పిరమిడ్ ట్రస్టు సభ్యులు దామోదర మహాస్వామి హాజరై గురు





పౌర్ణమిని అత్యంత ఘనంగా నిర్వహించడం నిజామాబాద్ జిల్లాలో అద్భుతంగా కార్యక్రమాలు నిర్వహించడం చాలా అభినందనీయమన్నారు. గురువులను పూజిస్తూ గురువులను స్మరిస్తూ గురు పౌర్ణమి వేడుకలలో పాలుపంచుకొని వారి ఆశయ సాధన కొరకు పాటుపడాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా బ్రహ్మర్షి పత్రీజీ సినిమా డైరెక్టర్ మరియు సభ్యులు వచ్చాయి హాజరై బ్రహ్మర్షి సినిమా విజయోత్సవ సంబరాలు కృతజ్ఞత యాత్రను సిద్దేశ్వర పిరమిడ్ వద్ద నుంచి ప్రారంభించారు. ఈ గురు పౌర్ణమి వేడుకల కార్యక్రమంలో పి ఎస్ ఎస్ ఎం నిజామాబాద్ జిల్లా అధ్యక్షులు అడ్వకేట్ సాయి కృష్ణారెడ్డి, సిద్దేశ్వర పిరమిడ్ చైర్మన్ తిరుమల గంగారం, సిద్దలగుట్ట ఆలయ కమిటీ చైర్మన్ జిమ్మి రవి, సభ్యులు భారత్ గ్యాస్ సుమన్, చరణ్ రెడ్డి, బంటు శంకర్ పి ఎస్ ఎస్ ఎమ్ నిజామాబాద్ జిల్లా బాధ్యులు బొడ్డు దయానంద్ మల్లారం సాయినాథ్ పోలీస్ గంగారెడ్డి సబ్బాని సుదర్శన్ అమరవాజీ శ్రీనివాస్, మైలారం రాజు ,ఆర్మూర్ రాజు, సత్యనారాయణ ఢీకొండ శ్రీనివాస్, రెడ్డి రమేష్ వెయ్యి మందికి పైగా ధ్యానులో పాల్గొన్నారు. వచ్చిన వారందరికీ నిర్వాహకులు ఉదయం అల్పాహారం మధ్యాహ్నం ధ్యానామృతాన్ని అందజేశారు.

# ట్రాక్టర్ బోల్తా పడి డ్రైవర్ దుర్మరణం..

ప్రజాదివాస్
కామారెడ్డి జిల్లా బీబీపేట్ మండలంలో ఆదివారం జరిగిన విషాదకర రోడ్డు ప్రమాదంలో ఓ యువ ట్రాక్టర్ డ్రైవర్ మృతి చెందాడు. వ్యవసాయ పనులు నిర్వహిస్తున్న సమయంలో ట్రాక్టర్ అదుపు తప్పి కాలువలోకి బోల్తా పడటంతో డ్రైవర్ ట్రాక్టర్ కింద చిక్కుకుని అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయాడు. ఈ ఘటన మందాపూర్ గ్రామంలో తీవ్ర విషాదాన్ని నింపింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. బీబీపేట్ మండలం మందాపూర్ గ్రామానికి చెందిన రాజెల్లిపేట శ్రీధర్ (26) ట్రాక్టర్ డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. ఆదివారం (జూలై 26) గ్రామానికి చెందిన శివలింగు పెద్ద రామిరెడ్డి వ్యవసాయ భూమిలో ట్రాక్టర్‌తో దున్నుతున్న సమయంలో మధ్యాహ్నం సుమారు 1:30 గంటల ప్రాంతంలో ట్రాక్టర్ ఒక్కసారిగా అదుపు తప్పింది. అనంతరం సమీపంలోని కాలువలోకి బోల్తా పడింది. ఈ ప్రమాదంలో శ్రీధర్ ట్రాక్టర్ కింద చిక్కుకుపోవడంతో తీవ్ర గాయాలపాలై ఊపిరాడక అక్కడికక్కడే మృతి చెందాడు. ప్రమాదాన్ని గమనించిన స్థానిక రైతులు వెంటనే సహాయక చర్యలు చేపట్టి పోలీసులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న బీబీపేట్ పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని పరిశీలించారు. అనంతరం మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని పోస్టుమార్టం నిమిత్తం కామారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రి మార్చురీకి తరలించారు. మృతుడి కుటుంబ సభ్యులు ఎటువంటి అనుమానాలు వ్యక్తం చేయలేదని, రాజెల్లిపేట కనుకవ్వ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు పోలీసులు తెలిపారు. యువకుడు అకాల మరణం చెందడంతో మందాపూర్ గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. కుటుంబ సభ్యులు, బంధువులు, గ్రామస్థులు శ్రీధర్ మృతితో తీవ్ర దిగ్భ్రాంతికి గురై



కన్నీరుమున్నీరుగా విలపించారు. వ్యవసాయ పనుల సమయంలో తగిన భద్రతా చర్యలు పాటించాలని స్థానికులు కోరుతున్నారు.
6

# ఆలయ నిర్మాణానికి ఆర్థిక సహాయం అందజేత



నవప్రజాదివాస్
వాంకిడి మండలంలో లక్ష్మీ నగర్ కాలనీలో హనుమాన్ మందిర్ నిర్మాణంలో ఉంది కావున నిర్మాణం కొరకు టిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు కిరిమిల్ల వినోద్ తన వంతు సహాయంగా 5000 రూపాయలు నగదు రూపంలో ఆలయ నిర్మాణానికి అభివృద్ధికి ఇవ్వడం జరిగింది